


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 183 | కర్నూలు | గురువారం జూలై 31 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# సింగపూర్‌లో బిజీగా చంద్రబాబు

## వివిధ సంస్థలతో వరుస భేటీలు

## పెట్టుబడులకు పలు సంస్థల ఆసక్తి



అమరావతి,జూలై30(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటనలో నాలుగో రోజున వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టె-మసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో వేర్వేరుగా సీఎం చంద్రబాబు బృందం భేటీ- అయ్యారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరిశంకర్ నాగభూషణంలతో సీఎం చంద్రబాబు బృందం చర్చించారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కుల ఏర్పాటు-కు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సమావేశంలో సీఎం చంద్రబాబు వివరించారు. తమ సంస్థ నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ఏపీని ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా పరిగణిస్తామని కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు తెలిపారు. వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ- కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్‌పీరియెన్స్ జోన్ల ఏర్పాటు- వంటి అంశాలపై మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధి మైక్ బార్క్ లేతో చంద్రబాబు మాట్లాడారు. ఏపీలో ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సముఖత వ్యక్తం చేశారు. పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో సమాలోచనలు చేశారు సీఎం చంద్రబాబు. వివిధ ప్రాజెక్ట్‌ల్లో అవసరమైన ఆర్థిక భాగస్వామ్యంపై ఞ్చ్ఙఇఞ ప్రతినిధితో చర్చించారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులు

## వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు

## పెట్టుబడులతో రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కండి

## సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు



అమరావతి,జూలై30(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని...వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టు-బడులు పెట్టి...కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ- అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ- పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటు-కు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ- పార్కుల్లో 30-35 శాతం ఐటీ- పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టు-బడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు. మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ- కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు- వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్‌లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ-, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది.

# పహల్గామ్ ఉగ్రవాదుల హతం.. ఆ రాత్రి అమిత్ షా ఏం చేశారంటే..

పహల్గామ్(శ్రీచక్ర) , బైసరన్ లోయలో అమాయకులైన పర్యాటకులను కాల్చి చంపిన టెర్రరిస్టులు కుక్క చావు చచ్చారు. హిర్వాన్-లిద్వాన్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు వారిని కాల్చి చంపాయి. ఆపరేషన్ మహదేవ్ సూపర్ సక్సెస్ అయింది. ఉగ్రవాదులు ఆసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబు తల్హా చచ్చిపోయారు. అయితే, పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ ముగ్గురు ఉగ్రవాదుల ఎన్‌కౌంటర్ గురించి పార్లమెంట్‌లో అధికారిక ప్రకటన ఇవ్వడానికి ముందు చాలా పెద్ద తతంగమే జరిగింది.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఉగ్రవాదుల్ని చంపిన తర్వాత ఆ సమాచారం హోం శాఖ మంత్రి అమిత్ షాకు వెళ్లింది. దీని గురించి పార్లమెంట్‌లో



అనౌన్స్‌మెంట్ చేయడానికి ముందు .. చనిపోయింది ఆ ముగ్గురేనా కాదా? అని ఆయన ధ్రువీకరించుకోవాలనుకున్నారు. ఆ రాత్రి సైనిక అధికారులు, సైంటిస్టులతో టచ్‌లో ఉన్నారు. ఎప్పటి కప్పుడు అప్‌డేట్లు తెలుసుకుంటూ ఉన్నారు. ఉగ్రవాదుల్ని చంపిన తర్వాత స్వాధీనం చేసుకున్న వారి గన్నులను, బుల్లెట్ కేసులను అధికారులు పరీక్షల కోసం చండీగఢ్ ఫొరెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీకి తరలించారు.

# ముగిసిన చంద్రబాబు సింగపూర్ పర్యటన

## నాలుగు రోజులపాటుపెట్టుబడులే లక్ష్యంగా చర్చలు

## పలు సంస్థల ప్రతినిధుల సమక్షంలో ఒప్పందాలు

## పర్యటన ముగించుకుని బయలుదేరిన బాబు బృందం

అమరావతి,జూలై30(శ్రీచక్ర) : పెట్టుబడులను ఆకర్షించటం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయ్యింది. మంత్రులు నారా లోకేష్ , పి.నారాయణ, టీజీ భరత్ సహా ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్ లో నాలుగు రోజుల పాటు- అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్ లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజు వరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాన మంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ-, హోం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. ఏపీ-సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గత పాలకుల చర్యల కారణంగా ఏపీ సింగపూర్ మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించటంలో ముఖ్యమంత్రి సఫలీకృతం అయ్యారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు మళ్లీ ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేలా చేయగలిగారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు వచ్చినట్టు- అక్కడి ప్రభుత్వ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించి చెప్పారు. నవంబరు 14-15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సీఎం ఆహ్వానించారు. సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి బృందానికి సహాయ సహకారాలు అందించారు. మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, ఏఐ సింగపూర్, కెప్పెల్ కార్పొరేషన్, జీఐసీ, ఎస్ఎంబీసీ, కాపిటాల్యాండ్ ఇన్వెస్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టీవీఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టు-బడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సీఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టు-బడులకు ఏపీ గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు- సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటీ-, ఏఐ, ఫినటెక్, మారి-టైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు. దీంతో పాటు- సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టు-వాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశ పెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది. మొత్తం పర్యటనలో సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్ తో పాటు- సమీపంలోని ఐదు దేశాల నుంచి వచ్చిన తెలుగువారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృందానికి ఘనస్వాగతం పలికారు. పర్యటన చివరి రోజైన బుధవారం కూడా సీఎం చంద్రబాబు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రానికి తిరుగు ప్రయాణం అయ్యారు. పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన సీఎం చంద్రబాబుకు సింగపూర్ లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు.

# అర్ధరాత్రి తలుపులు తట్టి నోటీసులు

## జగన్ ఫోటో ఉన్న వారందరికీ తాఖీదులు

## లిక్కర్ కేసులో సిట్ కట్టు కథలకు అడ్డే లేదు

## వైఎస్ జగన్ పర్యటనల మీద విషం చిమ్ముతున్నారు

## బ్రిటిషర్లకు..మీకు తేడా లేదు...వారికి పట్టిన గతే మీకూ పడుతుంది

## వైకాపా నేత మాజీమంత్రి పేర్నినాని ఘాటు విమర్శలు



అమరావతి,జూలై30(శ్రీచక్ర) అర్ధరాత్రి వైసీపీ మహిళా నేతల ఇంటి తలుపు తీసి నోటీసులు తీసుకుని వెళ్లమని చెబుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. మీకు ఏం పోయేకాలం వచ్చిందని, అర్ధరాత్రి నిద్రలేపి నోటీసులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. నెల్లూరులో ఉన్న 40 శాతం ఓటర్లకు నోటీసులు ఇచ్చారని, ఇంట్లో వైఎస్ జగన్ ఫోటో ఉంటే చాలు నోటీసులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బ్రిటీష్ వాళ్లకు, చంద్రబాబు నాయుడుకు తేడా ఉందా? అని.. మహాత్మా గాంధీని కూడా రోడ్డు మీదకు రాకుండా చేస్తే ఎవరైనా ఆగారా? అని అడిగారు. ఆనాటి బ్రిటిష్ పాలకులకు ఏ కర్మ పట్టిందో.. మీకు కూడా అదే కర్మ పడుతుంది అని పేర్ని నాని అన్నారు. లిక్కర్ కేసులో సిట్ కట్టు కథలకు అడ్డే లేదు. మీరు ఎన్ని కట్టు-కథలు చెప్పినా జంకేది లేదు. వైఎస్ జగన్ పర్యటనల మీద విషం చిమ్ముతున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఎలా అయినా తిరగొచ్చు. ఆఖరికి చంద్రబాబు సతీమణి కూడా ఎన్ని కార్లయినా తీసుకుని వెళ్ళొచ్చు. పవన్ కళ్యాణ్ రైతుల ఆత్మహత్యల పేరిట పెద్ద మీటింగులు పెట్టారు. మేము అనుమతులు ఇవ్వకపోతే మీరు పర్యటనలు చేసేవారా?. ఊరేగింపులు ఎందుకు చేస్తున్నారు అని జగన్ అడిగారా?. లోకేష్ మూడు కార్లలోనే వెళ్లారా. చంద్రబాబు లెక్కపెట్టి వాహనాలు పెట్టుకున్నారు. మీరు ఇప్పుడు భయంలో ఉన్నారు. ప్రజల్లో మీపై వ్యతిరేకత పెరిగింది. జగన్ రాగానే ధైర్యం వస్తుంది.. ఆయన కోసం చుస్తున్నారు. జైలు దగ్గర 10 కంటే ఎక్కువ వస్తే కేసు పెడతాం అని నోటీసు ఇచ్చారు. అర్ధరాత్రి వైసీపీ మహిళా నేతలకు పోలీసులు తలుపు తీసి నోటీసులు తీసుకుని వెళ్లమని చెబుతారు. మీకు ఏం పోయే కాలం వచ్చింది.. నిద్రలేపి నోటీ-సులు ఇస్తారా?. నెల్లూరులో ఉన్న 40 శాతం ఓటర్లకు నోటీ-సులు ఇచ్చారు. ఇంట్లో జగన్ ఫోటో ఉంటే చాలు నోటీ-సులు ఇస్తున్నారు. బ్రిటీ-ష్ వాళ్లకు, చంద్రబాబుకు తేడా ఉందా. మహాత్మా గాంధీని కూడా రోడ్డుమీదకు రాకుండా చేస్తే ఎవరైనా ఆగారా. ఆనాటి బ్రిటిష్ పాలకులకు ఏ కర్మ పట్టిందో.. మీకు కూడా అదే కర్మ పడుతుంది' అని పేర్ని నాని అన్నారు.

# అప్పటివరకూ పాక్‌కు సింధూ జలాలు ఇవ్వం..

## తేల్చిచెప్పిన జైశంకర్



న్యూఢిల్లీ: (శ్రీచక్ర) పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై భారత్ విధించిన ఆంక్షల్లో భాగంగా నిలిపివేసిన సింధూ నదీ జలాల ఒప్పందం పై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో బుధవారంనాడు స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా విడిచిపెట్టేంతవరకూ నదీ జాలల ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్టుగా నీరు, రక్తం కలిసి ప్రవహించవని ఆయన పునరుద్ఘాటించారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం ద్వారా నెహ్రూ చేసిన తప్పిదాన్ని మోదీ ప్రభుత్వం సరిచేసిందన్నారు.'నెహ్రూ నేతృత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దలేమని ఆరు దశాబ్దాలుగా చెబుతూ వచ్చారు. కానీ వాటిని మార్చవచ్చని మోదీ ప్రభుత్వం చేసి చూపించింది. ఆర్టికల్ 370ను రద్దు చేశాం. ఇప్పుడు సింధూ జలాల ఒప్పందాన్ని సరిదిద్దుతున్నాం' అని జైశంకర్ చెప్పారు. అప్పటి నెహ్రూ ప్రపంచం శాంతి కోసం కాకుండా బుజ్జగింపు విధానాలతో సింధూ జలాల ఒప్పందంపై సంతకాలు చేశారని తప్పుపట్టారు. మోదీ ప్రభుత్వ ప్రయత్నాల వల్లే ఉగ్రవాదం అనేది ఇవాళ్ల గ్లోబల్ ఎజెండా అయిందని జైశంకర్ చెప్పారు. ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్క్ ద్వారా పాకిస్థాన్‌పై భారత్ ఒత్తిడి తీసుకురాగలిగిందని, అంతర్జాతీ భద్రతా మండలిలో భారత్‌కు సభ్యత్వం లేకున్నా లష్కరే తొయిబా ప్రాక్సీ ది రిసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)పై ఆంక్షలు విధించేందుకు యూఎన్‌ను ఒప్పించగలిగిందని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తనపనేనంటూ టీఆర్ఎఫ్ ప్రకటించుకోవడాన్ని మంత్రి గుర్తు చేశారు. ఆపరేషన్ సింధూర్ జరుగుతుండగా పాకిస్థాన్‌తో కాల్పుల విరమణకు భారత్ అంగీకరించడం వెనుక థర్డ్ పార్టీ ప్రమేయం ఏదీ లేదని జైశంకర్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్‌ను నిలపేయడం వెనుక ఎలాంటి వాణిజ్య కారణాలు కూడా లేవన్నారు.

# సంపాదకీయం

## ధర్మస్థలలో ధర్మం లేదా

ధర్మస్థల. ఇదొక కర్ణాటక తిరుమల. కొండల్లో వెలసిన ఈ మంజునాథ స్వామి ఆలయానికి విశేషమైన చరిత్ర. అలాంటి చారిత్రక ఆధ్యాత్మిక కేంద్రంలో వరుస హత్యలు. అందునా మహిళలు, యువతులు, మైనర్ బాలికలున్నారా? ఒక సఫాయి కార్మికుడు చెబుతున్న సాక్ష్యం ద్వారా అసలేం జరుగుతోంది? ఈ మొత్తం ఉదంతం ద్వారా వెలుగులోకి వస్తోన్న కఠిన వాస్తవాలేంటి?1995- 2014 మధ్య కాలంలో.. తాను తన చేతుల మీదుగా కొన్ని వందలాది శవాలను నేత్రావతీ పరిసర ప్రాంతాల్లో ఖననం చేశానని అంటాడు. ఈ పక్కనే ఉన్న అడవుల్లో కొన్ని మృతదేహాలను దహనం కూడా చేశాననీ చెప్పుకొచ్చాడు. మరి కొన్ని మృతదేహాలను తాను నదిలో పాడేశానని అనడం విన్న పోలీసులకు మొదట అర్థం కాలేదు. బెళ్తంగడి న్యాయస్థానంలో కూడా వాంగ్మూలం ఇచ్చాడు. దీంతో ఒక్కసారిగా ఈ వార్త రాష్ట్ర వ్యాప్త సంచలనంగా మారింది. సీఎంని కలిసిన సుప్రీం రిటైర్డ్ జడ్జ్. ఇతడిచ్చిన వాంగ్మూలంతో ఒక యూట్యూబర్ వీడియో రూపొందించడంతో.. అది అర మిలియన్ వ్యూస్ పోయింది. దీనిపైనా కేసు బుక్ అయ్యింది. ఆ సరికే అది జనబాహుళ్యంలోకి విస్తృతంగా వెళ్లడంతో.. ఈ కేసు, దాని వివరాలు తీవ్ర ప్రకంపనలు నమోదు చేయడం మొదలైంది. అదెలాగంటే సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి గోపాల గౌడ సీఎం సిద్ధరామయ్యను కలసి.. ఈ కేసు దర్యాప్తు ముమ్మరం చేయాలని కోరారు. ఇందులో మహిళలు, యువతులు, మైనర్ బాలికలు సైతం ఉండటం గుర్తించిన కర్ణాటక మహిళా కమిషన్ సైతం ప్రభుత్వాన్ని దర్యాప్తు పై ఒత్తిడి చేసింది. ఆలయ ధర్మకర్తలు జైన్లు, శివుడికి వైష్ణవ పూజలు జరిగే ధర్మస్తల. ఈ మాజీ సఫాయి కార్మికుడు చెప్పినదంతా ఎలా నమ్మాలి? కొన్నేళ్ల తరబడి ఎంతో నిష్టాగరిష్టతలతో తులతూగుతున్న ఆలయ ప్రాంతానికి ఇంతటి అప్రదిష్ట మూటగట్టడమా? దానికి తోడు ఈ ఆలయ ప్రాంతం పేరే దర్మస్థల. ఇక్కడ ధర్మ దేవత ధర్మాన్ని నాలుగు పాదాలా నడిపిస్తుందని అంటారు. ఇదొక ఆధ్యాత్మిక త్రివేణీ సంగమం. ఆంధ్రకు వెంకటేశ్వరస్వామి వారు ఎలాగో కర్ణాటకలో మంజునాథ స్వామి వారు అలాగ. ఇక్కడ వంశపారంపర్య ధర్మకర్తగా ఎంపీ వీరేంద్ర హెగ్డే ఉన్నారు. ఈయన ఇక్కడ దాదాపు ఒక సమాంతర న్యాయ వ్యవస్థను నడుపుతారు. ఈ ఆలయం ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్య, వైద్య సేవలు విశేషంగా అందుతాయి. కుటుంబ- వ్యాపార- ఇతర సమస్యలేవైనా వస్తే ఈ ప్రాంతానికే తలపెద్దగా భావించే హెగ్డే దగ్గరకొచ్చి తమ సమస్యలు పరిష్కరించుకుంటారు. ఎన్నో జంటలకు ఎంపీ వీరేంద్ర హెగ్డే ఇచ్చే తాళిబొట్టుతో పెళ్లిళ్లు జరుగుతుంటాయి. ఇక్కడ ధర్మం నాలుగు పాదాలా నడుస్తుందనడానికి ఎన్నెన్నో ఉదాహరణలు. అలాంటి ధర్మస్థల లో వందలాది హత్యలు జరిగాయని తెలియడంతో ప్రపంచమంతా షాకైంది. కంప్లయింట్ చేసిన తల్లిని బెదిరించి పంపిన పోలీసులు. ఇంతకీ ఇతడు చెప్పేదేంటని చూస్తే తన చేజేతులా.. ఎన్నో శవాలకు ఖననం, దహనం నిర్వహించానని అంటాడాయన. అంతే కాదు తనకు ఇష్టం లేకపోయినా ఎందరో మహిళలు, యువతులు, మైనర్లు మృతదేహాలను ఖననం చేశానని చెప్పుకొచ్చారు. 2010లో తానిలాగే ఒక స్కూల్ డ్రెస్ వేసుకున్న మైనర్ బాలిక మృతదేహాన్ని ఖననం చేశానని అంటాడీ మాజీ పారిశుధ్య కార్మికుడు. అంతే కాదు 2003లో అనన్య భట్ అనే ఒక ఎంబీబీఎస్ స్టూడెంట్ తన స్నేహితులతో కలసి ధర్మస్తలకు వచ్చి.. ఆపై కనిపించకుండా పోయింది. ఆ సమయంలో మృతురాలి తల్లి ఫిర్యాదు చేయగా పోలీసులు ఆమెను బెదిరించి పంపారని అంటారు. ఇక 2012లో సౌజన్య అనే మరో యువతి హత్యాచారం కేసు పై కూడా కొంత కాలంగా వివాదం చెలరేగుతోంది. తనకు ప్రాణ హాని ఉందంటోన్న మాజీ పారిశుధ్య కార్మికుడు. ఇంతకీ ఈ సఫాయి కార్మికుడు ఇక్కడి నుంచి ఎందుకెళ్లాడు? ఆ వివరాలేంటని చూస్తే.. 2014లో తన కుటుంబానికి చెందిన మైనర్ బాలికను సైతం ఇలాగే లైంగికంగా వేధించారు. దీంతో తనకు విరక్తి వచ్చి ఇక్కడి నుంచి వెళ్లిపోయానని అంటాడాయన. తనలోని పాపభీతి ఇన్నాళ్లకు నిజం బయటకొచ్చేలా చేసిందని.. తాను గత కొంత కాలంగా అపరాధభావంతో కుమిలిపోతున్నట్టు చెప్పుకొచ్చారీ మాజీ పారిశుధ్య కార్మికుడు. తానీ పని చేస్తున్నప్పటి నుంచి తప్పుగానే భావించాననీ.. అయితే బలవంతానా తన చేత ఈ దుర్మార్గపు పని చేయించారనీ.. లేదంటే చంపేస్తామంటూ బెదిరించేవారని చెబుతాడీ మాజీ సఫాయి కార్మికుడు. తనకు ప్రాణహాని ఉందని కూడా చెబుతాడితను.. ఇక్కడి వంశపారంపర్య పాలనా పరంపర అలాంటిది. అందుకే ఈ ఆలయ ధర్మకర్త వీరేంద్ర హెగ్డేకి రాజ్యసభ్యత్వం ఇచ్చి గౌరవించింది కేంద్ర ప్రభుత్వం. ఆయన ఇది వరకే పద్మ పురస్కారాలతో పాటు ఇంకా ఎన్నో విశేష పురస్కారాలు అందుకున్నారు. ధర్మస్తల అంటే ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో అంతటి అశేష సామాజిక ప్రాధాన్యత ఉంది. కార్యమేదైనా హెగ్గే అనుమతి తీస్కునే స్థానికులు. వీరేంద్ర హెగ్డే వీరికొక ధర్మాధికారి మాత్రమే కాదు. అంతకన్నా మించి. ఆయనకు పరోపకారి అన్నదొక బిరుదు. ఈ ప్రాంత కీర్తి ప్రతిష్టల పతాక.. హెగ్డే కుటుంబం. ఈ ఆలయ చరిత్రతో ఈ జైన కుటుంబ చరిత్ర అంతగా మమేమకమై కనిపిస్తుంది. వీరేంద్ర హెగ్డే కుటుంబం తరతరాలుగా ఇక్కడి స్థానికుల నుంచి నీరాజనాలు అందుకుంటోంది. ఈ ప్రాంత వాసుల ఇంట్లో ఏ శుభకార్యం జరగాలన్నా ఆ మంజునాథుడే తమకు ఆనతిచ్చినట్టుగా హెగ్డే దగ్గరకు వచ్చి అనుమతి తీసుకుని వెళ్తారు. అంతగా ఇక్కడి ఆచార వ్యవహారాలు నడుస్తాయి. వారికేదైనా వివాదం వచ్చినా తీర్చుకోడానికి ఇక్కడికే వస్తుంటారు. గతంలో గ్రామ పెద్దలు, ఊరి పెద్దల పంచాయితీలు- తీర్పులు ఎలా సాగేవో.. ఇప్పటికీ ఇక్కడ అలాగే కొనసాగుతుంటాయి.

## ఉధృతంగా తుంగభద్ర నది-భక్తుల స్నానాలు కొరకు షవర్లు ఏర్పాటు










మంత్రాలయం, జూలై 30, (శ్రీచక్ర) :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తుంగభద్ర నదికి వరద నీరు భారీగా చేరి జల కళ సంతరించుకుంది.కర్నాటక రాష్ట్రం హ్వాస్పోట్ లోని తుంగభద్ర (టీబీ డ్యాం) కు భారీ ఎత్తున వరద నీరు చేరడంతో డ్యాం నుంచి దాదాపు లక్ష క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ సందర్భంగా తుంగభద్ర నదిలో నీటి ప్రవాహం పెరగడంతో అధికారులు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి సమీపంలో తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహించడంతో భక్తాదులు, గ్రామ ప్రజలలు నదిలోకి వెళ్లరాదని ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారు. భక్తుల స్నానాలు కొరకు మఠం అధికారులు షవర్లు ను ఏర్పాటు చేశారు. మంత్రాలయంలో ముందస్తు చర్యల్లో భాగంగా నదిలోకి ఎవరూ వెళ్లకుండా శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం అధికారులు , పోలీసులు మైకుల ద్వారా హెచ్చరికలు చేస్తున్నారు. తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో నది తీర ప్రాంతంలో ముందస్తు చర్యల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు రిస్క్ టీం ను ఏర్పాటు చేసి నది పరివాహక ప్రాంతం లోకి ఎవరు వెళ్ళకుండా ముందస్తు జాగ్రత్తలు ఏర్పాటు చేశారు.

## ఎమ్మిగనూరుకు రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేయాలని రైల్వే శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే బీవీ, కర్నూలు ఎంపీ నాగరాజు,





ఎమ్మిగనూరు, జూలై,30( శ్రీ చక్ర):-దేశ రాజధాని ఢిల్లీలోని కేంద్ర రైల్వేశాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ తో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మరియు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు మీదుగా కర్నూలు నుంచి హోస్పెట్ వరకు కొత్త రైల్వే ప్రతిపాదిత కొత్త రైలు మార్గానికి గల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలని దానికోసం ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.అనంతరం ఇదే అంశంపై సీఎం చంద్రబాబు నాయుడు రాసిన లేఖను కేంద్ర రైల్వే శాఖమంత్రి అశ్వినికిఅందజేశారు.మంత్రాలయం అయిన తుంగభద్ర రైల్వే స్టేషన్ రోడ్డు లైనును అభివృద్ధి చేయాలని తద్వారా మంత్రాలయానికి వచ్చే దూర, దేశ, విదేశీ భక్తులకు స్థానిక పర్యాటక ప్రదేశాలకు అను గుణంగా ప్రోత్సహించినట్లు అవుతుందని తెలిపారు. ఎమ్మిగనూరుకు కొత్త రైల్వే లైన్ మార్గం వల్ల పరిశ్రమలు, విస్తరణ మరియు కొత్త, కొత్త పెట్టుబడులే ఆకర్షణంగా ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి అవకాశాలు మరియు ప్రాంతీయ నిరుద్యోగుల శాతం తగ్గించడంతో పాటు స్థానికుల జీవనప్రమాణాలు మెరుగుపడతాయని ఆ లేఖలో రైల్వే మంత్రి కి ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి వివరించారు.అదే విధంగా ఎమ్మిగనూరు,ఆదోని చుట్టూ పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య, విద్య, రవాణ మరియు అత్యవసర సేవలు వీరివిరివిగా అందుబాటులోకి వస్తాయని కోరారు.

## నిజాయితీ చాటుకున్న శ్రీధర్ స్వామి దంపతులు



మంత్రాలయం, జూలై 30,(శ్రీచక్ర) :మండల కేంద్రంలో ఉన్న శ్రీధర్ స్వామి,సుధామణి దంపతులు నిజాయితీ చాటుకున్నారు.శ్రీ పరిమళ విద్యానికేతన్ లో వీరి దంపతుల కుమార్తె అయిన జే.హరి ప్రియ మూడవ తరగతి చదువుతున్నది.అదే పాఠశాలలో చదువుతున్న నందవరం మండలం కైరవడికి చెందిన సుజాత కుమారుడు గణేష్ అనే విద్యార్థికి చెందిన తల్లికి వందనం డబ్బులు13వేల రూపా యలు సుధామణి బ్యాంకు ఖాతాలో జమాయ్యాయి. సుధామణి, శ్రీధర్ స్వామి దంపతులకు ఇద్దరు పిల్లలకు చెందిన రూ.26 వేలే కాకుండా మరొక రూ. 13 వేలు అదనంగా తమ ఖాతాలో జమ కావడంతో పాఠశాలకు వెళ్లి విచారించారు .గణేష్ కి చెందిన రూ.13వేలనుసుధామణిఖాతాలోజమకావడంతో, గణేష్‌కు సంబంధించిన హరిప్రియ తల్లి అయిన సుధా మణి , గణేష్ తల్లిఅయినసుజాతకుబుధవారంపాఠశాలలో ఎస్ఐ శివాంజల్ చేతుల మీదుగా గణేష్ తల్లి సుజాతకు అందజేశారు. నిజాయితీగాఅందజేసినసుధామణిదంపతులను సుజాత మనస్ఫూర్తి గా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సంజీవ దేశాయ్, తదితరులు ఉన్నారు.

## డిఎస్పి ని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రాలయం సిఐ బృందం



మంత్రాలయం , జూలై ,30,(శ్రీచక్ర) : శ్రీకాళహస్తి నుంచి బదిలీపై ఎమ్మిగనూరుకువచ్చినూతనంగాబాధ్యతలు చేపట్టిన డిఎస్పీ భార్గవి ను మంత్రాలయం సిఐ రామానుజులు , మంత్రాలయం ఎస్ఐ శివాంజుల్ ,మాధవరం ఎస్ఐ విజయకుమార్ ఎమ్మిగనూరు డిఎస్పీ కార్యాలయంలోబుధవారంబొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు సమస్యల పై చర్చించారు.

## బ్యాంకులు పకడ్బందీ భద్రతను ఏర్పాటు చేసుకోవాలి

**నేర నివారణే ప్రథమ లక్ష్యం...**
**దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**
**బ్యాంకు అధికారులు ఖాతాదారులను హెచ్చరిస్తూ సైబర్ మోసాల గురించి తెలియజేయాలి**
**భద్రతా ప్రమాణాలపై జిల్లాలోని బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ... జిల్లా ఎస్పీ**






కర్నూలు, జూలై 30 (శ్రీచక్ర): నేర నివారణే ప్రథమ లక్ష్యంగా కర్నూలు జిల్లాలోని అన్ని బ్యాంకులు పకడ్బందీ భద్రతను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. బ్యాంకుల భద్రతా ప్రమాణాల పై జిల్లా ఎస్పీ గారు జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లతో బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల మధ్యప్రదేశ్, మహరాష్ట్ర, తమిళనాడు, హర్యానా వంటి పలు రాష్ట్రాలలో హైవే ప్రక్కన ఉన్న బ్యాంకుల్లో జరిగిన దొంగతనాలను గుర్తు చేశారు. అలాంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా బ్యాంకు అధికారులు పకడ్బందీగా భద్రతను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ బ్యాంకు లోపల, బయట అన్ని ప్రదేశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజా భద్రత చట్టం ప్రకారం మన్నిక కలిగిన సెన్సార్ సీసీ కెమెరాలు , బ్యాంకులలో దొంగలు పడిన వెంటనే అత్యవసర పరిస్థితుల్లో సెక్యూరిటీ అలారం మోగే విధంగా అందరూ అప్రమత్తం అయి బ్యాంకు వారికి మెసెజ్లు, అలర్ట్స్ వచ్చే విధంగా భద్రతను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రతి బ్యాంకులో సెక్యూరిటీ గార్డులు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. లారీ డ్రైవర్స్ లారీలలో కార్లను డెలివరీ చేసేందుకు వచ్చి ఇతర రాష్ట్రాల నుండి వచ్చి దొంగలు దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. సెలవు రోజులలో రెక్కి చేస్తారన్నారు. కొందరి ఖాతాదారుల ఖాతాలలో అతి పెద్ద మొత్తాలలో లావాదేవీలు జరిగినప్పుడు బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరగాళ్ల గురించి ఖాతా దారులను అప్రమత్తం చేయాలన్నారు.ఓటీపీ ఫ్రాడ్స్, ఎపికె ఫైల్స్, డిజిటల్ ఫ్రాడ్స్, ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్స్ గురించి ఖాతాదారులకు బ్యాంకులలో హెచ్చరిస్తూ సైబర్ మోసాల గురించి తెలియజేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాలన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులందరూ బ్యాంకులను సందర్శించి సెక్యూరిటీ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బ్యాంక్ అధికారులతో మాట్లాడాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ డిఎస్పీ జె. బాబు ప్రసాద్, ఎస్బిఐ మేనేజర్ అబ్దుల్ రావూఫ్ , కరూర్ వైశ్య బ్యాంక్ పీరయ్య , స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజమూర్తి , కర్నూలు పట్టణ సిఐలు రామయ్య నాయుడు, నాగరాజా రావు, శ్రీధర్, విక్రమ్ సింహా, చంద్రబాబు నాయుడు, మన్సురుద్దీన్ , నాగశేఖర్ , సైబర్ ల్యాబ్ సిఐ వేణుగోపాల్ , ఎస్సైలు, సైబర్ ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.


## శ్రీ మఠంలో నంద్యాల జిల్లా కలెక్టర్




మంత్రాలయం, జూలై 30,(శ్రీ చక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థం నంద్యాల జిల్లా కలెక్టర్ విజయ కుమారి కుటుంబ సభ్యులతో కలిసి మంత్రాల యం వచ్చారు. ఆమెకు తహసీల్దార్ రమాదేవి, ఆర్ఐ జనార్దన్ రావు స్వాగతం పలికారు. వారు ముందుగ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## ఎమ్మిగనూరు డిఎస్పీగా భార్గవి బాధ్యతలు స్వీకరణ,

ఎమ్మిగనూరు, జూలై, 30 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు డివిజన్ డిఎస్పీగా మద్రవాడ భార్గవి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ డిఎస్పీగా సేవలందించిన ఉపేంద్ర బాబు కర్నూల్ దిశా పోలీస్ స్టేషన్కు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో శ్రీ కాళహస్తి నుంచి బదిలీపై వచ్చిన భార్గవి ఎమ్మిగనూరు డిఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ఎమ్మిగనూరు డిఎస్పీగా భార్గవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల ప్రజలకు అనుక్షణం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణంలో ఎంతటి వారినైనా అసంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల ప్రజలు పేకాట, మట్కా, జూదం, తదితర అసంగిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## కారిపాకం లో పౌర హక్కుల దినోత్సవం

వరదయ్యపాలెం,జూలై 30(శ్రీచక్ర):తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు కారిపాకం ఎస్ టీ కాలనీ లో పౌరహక్కుల దినోత్సవంను ఆర్ ఐ నల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారం కొఱకు చర్యలు తీసుకుంటారు.ప్రభుత్వ పథకాలు అమలులో వేగవంతమైన నిర్ణయాలు తీసుకుంటారు.డివిజనల్ విజిలెన్స్ అండ్ మానెటరింగ్ కమిటీ సభ్యుడు గుత్తి త్యాగరాజు పౌర హక్కుల దినోత్సవం సమావేశంకు హాజరై,పౌరుల,హక్కులు బాధ్యతలు గురించి వివరించారు.హౌసింగ్ ఇవ్వాలని,సిమెంట్ రోడ్లు, ముఖ్యంగా వాటర్ ట్యాంకు,ఇంటి పట్టాలు,అర్హులకు పింఛనులు,స్తంభాలు ఏర్పాటు, ఉన్న స్తంభాలుకి లైట్లు ఏర్పాటు చేయాలి,ఉపాధి హామీ బకాయిలు విడుదల చేయాలి,గ్రీన్ అంబాసిడర్ ఏర్పాటు చేయాలని గిరిజనులు తెలిపారు.వీరికి వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులు,బాల్య వివాహాల మీద అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెచ్ సి సాయిబాబు,వైద్యసిబ్బంది కృష్ణవేణి, విఆర్ఓ నాగభూషణం,ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమల పాల్గొన్నారు.



శ్రీచక్ర SREECHAKRA TELUGU DAILY

గురువారం జూలై 31 2025

# త్వరలో నగరపాలక మరో పెట్రోల్ పంప్ ప్రారంభం




కర్నూలు, జూలై 30 (శ్రీచక్ర): 19వ వార్డు జొహరపురం రోడ్డున నగరపాలక సంస్థ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ పనులు దాదాపు పూర్తి అయ్యాయని, వచ్చే వారంలో పంప్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన పెట్రోల్ పంప్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే బుధవారపేటలో వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. బుధవారపేట శ్రీ దామోదరం సంజీవయ్య పార్కులో సౌకర్యాలపై స్థానికులను ఆరా తీశారు. నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఈఈ నరేష్, ఏఈ జనార్ధన్, పారిశుద్ధ్య తనిఖీదారులు రమేష్, హుస్సేన్, మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 2 వ తేదీన అన్నదాత సుఖీభవ -పియం కిసాన్ నిధులు జమ

**జిల్లాలో అర్హులైన రైతులందరికీ చేసేందుకు నిధులు జమ చేసేలా చర్యలు చేపట్టాలి**

**పెండింగ్ లో ఉన్న ఈ-కెవైసి రేపు సాయంత్రం లోపు పూర్తి చేయాలి**

**ఈ-కెవైసి, ఎన్పిసిఐ మ్యాపింగ్ కాని రైతులు ఈ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, జూలై 30 (శ్రీచక్ర): ఆగస్టు 2 వ తేదీన అన్నదాత సుఖీభవ-పియం కిసాన్ నిధులు జమ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, జిల్లాలో అర్హులైన రైతులందరికీ నిధులు జమ చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకం నిధులు జమ చేసే అంశం పై వ్యవసాయ శాఖ అధికారులతో, తహసీల్దార్ లతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మొత్తం మీద 2 లక్షల 75 వేల 749 మంది రైతులకు గాను 2 వేల 107 మంది రైతులకు ఈ–కెవైసి పెండింగ్ ఉందని, వీరికి వెంటనే ఈ–కెవైసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.... కౌతాళం 258, హొలహర్వి 195, చిప్పగిరి 182, పత్తికొండ 180, ఆలూరు 172 పెండింగ్ లో ఉన్నాయని, ఎందుకు పెండింగ్ ఉందని కలెక్టర్ సంబంధిత వ్యవసాయ అధికారులను ఆరా తీశారు. వ్యవసాయ అధికారులు స్పందిస్తూ అందులో కొంత మంది ఇతర నగరాల్లో, పట్టణాల్లో ఉన్నారని, కొంత మంది మరణించిన వారు ఉన్నారని వివరించారు.. గైడ్లైన్స్ ప్రకారం చర్యలు తీసుకుని పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎన్పిసిఐ మ్యాపింగ్ కాని రైతులు 8 వేల 755 మంది ఉన్నారని, ఇందులో ఆదోని, దేవనకొండ, కృష్ణగిరి, కౌతాళం మండలాల్లో ఎన్పిసిఐ మ్యాప్ కానివి చాలా ఎక్కువ సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే మ్యాపింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లు ఈ అంశం పై ప్రత్యేక దృష్టి సారించి వీటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..ఎన్పీసీఐ మ్యాపింగ్ కాని రైతుల అకౌంట్లను ఆధార్ మ్యాపింగ్ చేసే విధంగా బ్యాంకు అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. రైతులకు విజ్ఞప్తిఈ కేవైసీ, ఎన్పిసిఐ మ్యాపింగ్ కాని రైతులు రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించి ఈ–కెవైసి, మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు.. మీ సేవా కేంద్రాలు లేదా సెక్రటేరియట్లకు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు.. అలాగే ఎన్పీసీఐ మ్యాపింగ్ కాని వారు బ్యాంకుకు వెళ్లి వాళ్ళ అకౌంట్ తో ఆధార్ మ్యాపింగ్ చేయించుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. టెలికాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఎల్డీఎం రామచంద్ర రావు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# గిరిజనుల అభివృద్ధికి ఆది కర్మయోగి అభియాన్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు, జూలై 30 (శ్రీచక్ర): గిరిజనుల అభివృద్ధికి ఆది కర్మయోగి అభియాన్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో ఆది కర్మయోగి అభియాన్ పథకం అమలు పై వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవోలతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గిరిజనులు,సంచార జాతుల వారి అభ్యున్నతి కోసం ఆది కర్మయోగి అభియాన్ పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. మన జిల్లాలో 35 వేల మంది గిరిజనులు ఉన్నారని, వీరికి అన్ని పథకాలు, సేవలు సంతృప్త స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు..ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, రోడ్లు, త్రాగునీరు,అటవీ, గృహాలు,మహిళా శిశు సంక్షేమం అంశాలకు సంబంధించి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వీటితో పాటు సర్వీస్ డెలివరీ కి సంబంధించి ఆధార్ లేనివారికి ఆధార్ క్యాస్ట్ సర్టిఫికెట్ ఇప్పించడంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించడం, పెన్షన్లు, అవసరం మేరకు లోన్ సౌకర్యం, ఇతర జీవనోపాదులు కల్పించడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న గిరిజనులకు ప్రభుత్వ పరంగా చేయాల్సిన అవసరాలు ఏమి ఉన్నాయో ముందుగా గుర్తించి, వాటిని అందించే విధంగా అన్ని శాఖల అధికారులు కన్వర్జెన్స్ తో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమైన ప్రభుత్వ విభాగాల నుండి జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఆది కర్మయోగి, యోగి, సహ యోగి లను గుర్తించి, వీరికి శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్స్ ద్వారా గిరిజనుల అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ×బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను పూర్తి చేయాలిజిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. పేద కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చే వారిని గుర్తించి మార్గదర్శులు గా రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించారు..మండల వారీగా కలెక్టర్ ఎంపిడిఓ లతో మాట్లాడి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్/ డీటీడబ్ల్యూఓ కొండయ్య, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, డిడబ్ల్యూఎంఏ పీడీ రమణయ్య, డీఈఓ శామ్యూల్ పాల్, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి నిర్మల, అగ్రికల్చర్ జెడి వరలక్ష్మి, పశుసంవర్ధక శాఖ జెడి శ్రీనివాసులు, పిఆర్ ఈ ఈ మద్దన్న, డిపిఓ భాస్కర్, ఎల్డీఎం రామచంద్ర రావు, ఏపీ ఎస్పీడీసీఎల్ ఈఈ ఓబులేష్, డిఆర్డిఏ, ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లలో ఆహార పదార్థాలు శుభ్రంగా, వేడిగా, రుచిగా ఉండాలి

## పాత బస్ స్టాండ్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కర్నూలు, జూలై 30 (శ్రీచక్ర): అన్న క్యాంటీన్లలో ఆహార పదార్థాలు శుభ్రంగా, వేడిగా, రుచిగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్న క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక పాత బస్ స్టాండ్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్న క్యాంటీన్ లో భోజనం చేస్తున్న వారితో మాట్లాడారు..ప్రతి రోజు భోజనం ఇక్కడే చేస్తారా?? భోజనం ఏ విధంగా ఉంది?? అని ఆరా తీశారు.. వారు స్పందిస్తూ ప్రతి రోజు ఇక్కడే భోజనం చేస్తామని, భోజనం నాణ్యతగా, రుచిగా ఉంటుందని కలెక్టర్ కి తెలిపారు.. అన్న క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయంలో ఎంతమంది భోజనం చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు..అన్న క్యాంటీన్ లో మంచి భోజనం అందించడం తో పాటు శుభ్రత పాటించాలని, సకాలంలో భోజనం అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు..బయట కింద కూర్చొని భోజనం చేస్తున్న వారి కొరకు టేబుల్ లను ఏర్పాటు చేయించాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా అన్న క్యాంటీన్ పరిసరాలలో పూలు అమ్ముకునే వారితో కూడా మాట్లాడారు.. పూలు ఎక్కడి నుంచి తీసుకొచ్చి అమ్ముతారు?? ప్రతిరోజు అన్న క్యాంటీన్లో భోజనం చేస్తారా?? భోజనం రుచి ఏ విధంగా ఉంది ?? ఏమైనా పెన్షన్ వస్తుందా ?? అని కలెక్టర్ వారిని ఆరా తీశారు.. వారు స్పందిస్తూ పూలు బెంగళూరు నుండి తీసుకొచ్చి అమ్ముతామని, ప్రతిరోజు అన్న క్యాంటీన్లో భోజనం చేస్తామని, భోజనం చాలా రుచిగా ఉంటుందని కలెక్టర్ కి తెలిపారు.. అర్హత ఉండి పెన్షన్ ఎవరికైనా రాకపోతే వెంటనే దరఖాస్తు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. కలెక్టర్ పూల మార్కెట్ ను పరిశీలిస్తూ ఇక్కడ మొత్తం ఎన్ని షాప్ లు ఉన్నాయి?? మున్సిపాలిటీ వారు పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు ఏ విధంగా చేస్తున్నారు?? అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# తుంగభద్ర దిగువ కాలువ పై ఐరన్ ఫుట్ బ్రిడ్జి నిర్మాణం

## పత్రికల్లో వచ్చిన వార్తలపై వెంటనే స్పందించి మరమ్మతులు చేయించిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

కర్నూలు, జూలై 30 (శ్రీచక్ర): కౌతాళం మండలం ఉరుకుంద – ఓబుళాపురం మార్గంలో ఉన్న తుంగభద్ర దిగువ కాలువపై ఉన్నటువంటి ఐరన్ ఫుట్ బ్రిడ్జి కూలిపోయిందని పత్రికల్లో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా వెంటనే స్పందించి మరమ్మతులు చేయించారు.బ్రిడ్జి సరిగా లేకపోవడం వల్ల పాదచారులు నడవడానికి ఇబ్బందిగా ఉందని, మూడు రోజుల క్రితం స్కూల్ నుంచి ఇంటికి వెళ్తున్న విద్యార్థుల్లో ఒకరు బ్రిడ్జికి పడిన రంధ్రం నుంచి నీటిలో పడిపోయారనే వార్తను చూసి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించి ఐరన్ ఫుడ్ బ్రిడ్జి అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం అధికారులు ఒక్క రోజులో బ్రిడ్జి కి ఐరన్ షీట్ వేయడంతో పాటు ఒరిగిన రెయిలింగ్ ను పునరుద్ధరించారు. ఐరన్ ఫుట్ బ్రిడ్జి కి మరమ్మతులు చేయించి అందుబాటులోకి తెచ్చినందుకు ఆ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



మరమ్మతులకు ముందు ఐరన్ ఫుట్ బ్రిడ్జి



మరమ్మతుల చేసిన తర్వాత ఐరన్ ఫుట్ బ్రిడ్జి

# సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి సహాయపడాలి... డాక్టర్. శంకర్ శర్మ



కర్నూలు, జూలై 30 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని డాక్టర్స్ కాలనీలో ఉన్న బీసీ హాస్టల్ కు డాక్టర్ శంకర్ శర్మ ఫ్యాన్లను పంపిణీ చేశారు. బీసీ హాస్టల్ వార్డెన్ రమేష్ డాక్టర్. శంకర్ శర్మ ను కలిసి హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని కోరారు. స్పందించిన డాక్టర్. శంకర్ శర్మ గాయత్రీ ఎస్టేట్ లోని సాయి గురుదత్త పాలిక్లినిక్ లో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే సీలింగ్ ఫ్యాన్లను వార్డెన్ రమేష్ కు బుధవారం అందించారు. ఈసందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ధనవంతులు పేదవారికి సహాయం చేయాడం వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. వెనుక బడిన రాష్ట్రంలో దాతలు సహాయం చేయాలని ముఖ్యమంత్రి సైతం సూచించడం జరిగిందని శంకర్ శర్మ పేర్కొన్నారు. తెలిపారు. జపాన్ దేశంలో ఒకరికొకరు సహాయం చేసుకుంటారని అందువల్లే వారికి ఆయుషు ఎక్కువగా ఉంటుందన్నారు. ఏదైనా ఒక వస్తువు కొన్నప్పుడు కన్న ఇతరులకు ఇచ్చినప్పుడే ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. పేదలకు సహాయం చేయడం వల్ల ఎవరు పేదవారు కాదన్నారు. విద్యార్థులకు నేడు సహాయం చేయడం వల్ల భవిష్యత్తులో వారు ఇతరులకు సహాయం చేస్తారని తెలిపారు.

# ప్రభుత్వ పథకాల పేరిట సైబర్ నేరగాళ్ల మోసాలు...

**సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి**

**పథకాల పేరుతో వచ్చే తెలియని లింకులను క్లిక్ చేయవద్దు**

**బ్యాంకు ఖాతాల ఓటిపిలు చెబితే మోసపోతారు... జాగ్రత్త!...**

**జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**



కర్నూలు (శ్రీచక్ర): :–ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్, ముద్ర లోన్స్, సూర్యఘర్, అమ్మవడి వంటి పథకాల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు బుధవారం తెలిపారు. 'ఇది ప్రభుత్వం ప్రారంభించిన కొత్త పథకం. ఇప్పుడే దరఖాస్తు చేసుకోండి. మీకు రూ.50 వేల రాయితీ' అంటూ ఆకర్షించి ఖాతాలను కొల్లగొడుతున్నారు.ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారిని ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆయా పథకాలపేరుతో మొబైల్ కు వచ్చే తెలియని లింకులను క్లిక్ చేయవద్దన్నారు. ఓటీపీలు చెబితే మోసపోయే అవకాశంఉందని హెచ్చరించారు.జిల్లాఎస్పీగారి సూచనలు...–అపరిచిత లింకులను నమ్మవద్దు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన దరఖాస్తుల కోసం అధికారిక వెబ్‌సైట్‌లనుమాత్రమే ఉపయోగించాలి. – వ్యక్తిగత సమాచారం షేర్ చేయవద్దు.బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దు.– అపరిచిత కాల్స్ వస్తే 1930 నంబరుకు కాల్ చేయాలి. అదేవిధంగా www.cybercrime.gov.inనిలో ఫిర్యాదు చేయాలి.– ఇలాంటి మోసాల గురించి కుటుంబసభ్యులు, స్నేహితులకు తెలియజేసి సైబర్ మోసాల బారిన పడకుండా అవగాహన పెంచాలి.– ప్రభుత్వ పథకాల సమాచారం కోసం http://www.gov.inని లాంటి అధికారిక డొమైన్‌లను మాత్రమే ఉపయోగించాలి.

## టిడిపి నాయకులు పల్లెమల్లు.వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో... గూడలి పంచాయతీలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ ప్రచారం



కోట జూలై30(శ్రీచక్ర):కోటమండలంగూడలిపంచాయతీ లో సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమము ఇంటింటికి తెలుగుదేశం పార్టీ "డోర్ టు డోర్"ప్రచారం టిడిపి నాయకులు పల్లె మల్లు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడంజరిగింది.గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు కోట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి "పిలుపుమేరకు గూడలి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు183 బూత్ యూనిట్ ఇంచార్జ్ పల్లెమల్లు వెంకట కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో గూడలి పంచాయతీ తెలుగుదేశం పార్టీ కో ఇంచార్జి నల్లూరు గోపాల చారి,185 బూత్ కో కన్వీనర్ కిల్లా రోహిత్, ఇంటింటికి తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో బోధనేతర పనులు రద్దు చేయాలి.యుటిఎఫ్ డిమాండ్





రామచంద్రపురం, జూలై 30( శ్రీచక్ర)ప్రభుత్వ పాఠశాలల్లో బోధనేతర పనులు రద్దు చేయాలని, లేనిచో పెద్ద ఎత్తున రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పక్షాన ఉద్యమిస్తామని యుటిఎఫ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అద్యక్షులు పి. సురేంద్ర, ఆడిట్ కమిటి సభ్యులు పాకలపాటి. శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఇ. ప్రదీప్ కుమార్ తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రామచంద్రాపురం రూరల్ శాఖ పక్షాన మండలంలో విస్తృత సభ్యత్వ కేంపైన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లో బోధనేతర పనులు, యాజులు, పి-4, విద్యాశక్తి. తదితర కార్యక్రమాలు, పనిదినాల్లో శిక్షణతరగతులు నిర్వహించడం నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. బదిలీ అయిన ఉపాధ్యాయులకు 2 నెలల జీతం వెంటనే -చెల్లించాలని, డీఎస్సీ -2003 ఉపాధ్యాయులకు పాతపెన్షన్ విధానం అమలు చేయాలని, ఆగస్టు 2న జరిగే ఫ్యాప్టో ధర్నారు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అద్యక్షులు పి.విఎస్ బాపూజీ, ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాసరావు . బి. లక్ష్మణ్ రావు, ఎం. రామకృష్ణ, సిహెచ్. శ్రీనివాస్, పీ. వెంకటేశ్వర్లు తదితరులు పాల్లున్నారు .

## జి ఎస్ ఎల్ వి -ఎఫ్ 16 రాకెట్ ప్రయోగం విజయవంతం.

### నిసార్ ఉప గ్రహాన్ని నిర్ణీత కక్షలోకి ప్రవేశపెట్టిన షార్‌రాకెట్ ప్రయోగాన్ని కుటుంబ సభ్యులతో వీక్షించిన జిల్లా కలెక్టర్

శ్రీహరికోట,జూలై30(శ్రీచక్ర):ఇస్రో భారత అంతరిక్షంలో మరో మైలురాయిని చేరుకుంది. శ్రీహరికోటలోని షార్ నుంచి చేసిన 102 వ ప్రయోగం విజయవంతం అయ్యింది. సాయంత్రం 5.40 నిమిషాలకు జి ఎస్ ఎల్ వి -ఎఫ్ 16 రాకెట్ నిసార్ ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది.జిఎస్ఎల్ వి-ఎఫ్ 16 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలు సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలను ఇస్రో చైర్మన్ డా.వి నారాయణన్ అభినందించారు.ఈ ఉపగ్రహం వాతావరణ పరిస్థితులతో పాటు, సముద్రాల లోతు,మార్పులతో పాటు రక్షణ రంగాలకు కీలకంగా మారనుంది.ఈ రాకెట్ ప్రయోగాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ కుటుంబ సభ్యులతో కలిసి వీక్షించారు. ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శాస్త్రవేత్తల బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. భారత కీర్తిని ప్రపంచపటంలో ఉన్నత స్థానంలో నిలిపిన శాస్త్రవేత్తల సేవలను జిల్లా కలెక్టర్ కొనియాడారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్ షి, ఆర్ డి ఓ కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు.




# చిన్నారుల ఆరోగ్య భద్రతకు అంగన్వాడీ సెంటర్లు దోహదం

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది జగన్నాథగిరిలో అంగన్వాడి సెంటర్లు పరిశీలన



కాజులూరు, జూలై 30( శ్రీచక్ర)చిన్నారుల ఆరోగ్య భద్రతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలు దోహదపడుతున్నాయని ఇందుకోసం ప్రతి ఒక్కరు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి ఆరోగ్యవంతమైన పౌష్టికాహారం అందించేలా చూడాలని కోనసీమ జిల్లా బిజెపి ప్రదాన కార్యదర్శి సలాది వీరబాబు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారంబిజెపి కాజులూరు మండల శాఖ ,కాజులూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ పిలుపుమేరకు జగన్నాథగిరి ఎంపీటీసీ కొప్పన లక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలను వీరబాబు సందర్శించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో 110,111,235 సెంటర్లు నందు బాలింతలు, గర్భిణీ స్త్రీలు ఎంతమంది, పిల్లలు సంఖ్య ఎంతమంది, కొత్తగా జాయిన్ అవ్వాలి అంటే ఎలా మొబలేజేషన్ చేస్తున్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల నిధులు పిల్లలు పౌష్టికాహారం గురించి పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదగడం గురించి అంగన్వాడీలకు నిధులు కేటాయిస్తున్నారని, ఇవి సక్రమంగా పిల్లలకు అందించే ప్రయత్నం చేస్తే చాలా శక్తివంతంగా తయారవుతారని ఆయాలకు టీచర్లకు ఈసందర్భంగా సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని అంగన్వాడీలో చేర్చే దిశగా ఆలోచన చేయాలని కోరారు, అంగన్వాడి సంఖ్య 235 లో అంగన్వాడీ టీచర్ పద్మావతి. పిల్లలకు శ్రద్ధగా అర్థమయ్యే రీతిలో, వివిధ కళాకృతులు అట్టలతో కట్ చేసి, డిజైన్స్ చేసి వారి స్వహస్తాలతో పిల్లలకు అర్థమయ్యే రీతిలో వివరించడాన్ని ఆయన అభినందించారు, ఇలా ఒక స్ఫూర్తిదాయకంగా మిగతా సెంటర్స్ వారుచేసి అందరికీ ఆదర్శంగా నిలిస్తే, ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ఇలా నిర్వహిస్తే మరింతమంది పిల్లలు చేరే అవకాశం ఉందని అన్నారు .జగన్నాథగిరి 235 సెంటర్ సందర్శించి తోటి అంగన్వాడీ టీచర్లు స్ఫూర్తిగా తీసుకుని అందరూ పాటిస్తే బాగుంటదని ఈసందర్భంగా వీరబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

# భరతమాత ముద్దుబిడ్డ,స్వాతంత్ర సమరయోధులు సర్దార్ ఉద్దం సింగ్




## -నేడు ఆయన బలిదాన దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )1919 ఏప్రిల్ 13 పంజాబ్ లోని అమృతసర్ లో జలియన్ వాలాబాగ్ అనే చిన్నతోటలో రౌలత్ చట్టానికి వ్యతిరేఖంగా శాంతియుతంగా సభ జరుపుకుంటున్న అమాయకప్రజలపై జనరల్ డయ్యర్ ఆధర్యంలో విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో దాదాపు వెయ్యిమంది మరణించారు. రెండువేలమంది క్షతగ్రాతు?లైనారు. ఇది అత్యంత ఘోరమైన సంఘటనగా చరిత్రలో మిగిలిపోయింది..ఆ రోజు ఆ సభలో మంచినీరు సరఫరా చేయడానికి ఒక అనాధశరణాలయం నుండి 19 యేండ్ల కుర్రాడు వచ్చాడు.. జరిగిన దురంతం చూసి చలించిపోయాడు. నేలమీదపరుండి ప్రాణాలు కాపాడుకున్న ఆ కుర్రాడు..శవాల గుట్టలను చూసి కోపంతో వణికిపోయాడు.. కంటినిండానీరు ఉబికివస్తుండగా ఆ తోటలోని రక్తం అంటినమట్టిని తీసుకొని "ఈ దురంతానికి కారకుడైన వ్యక్తులను చంపేదాకా నేను చావను"అంటూ ప్రతిజ్ఞ చేశాడు.దీనికి కారకులైన డయ్యర్స్ ను వెతుకుంటూ బయలుదేరాడు. తుపాకీ కాల్చుడం నేర్చుకున్నాడు. కొన్నిరోజులు భగత్ సింగ్ తో కలిసి విప్లవకార్యక్రమాలలో పాల్గొన్నాడు..డయ్యర్స్ లో ఒకరైన ఫ్రాన్సిస్ డయ్యర్ 1927లో భారత్ లోనే చనిపోయాడు. దానితో జనరల్ ఓ డయ్యర్ ను చంపేందుకు ఇంగ్లండ్ పయనమవ్వాలనుకుంటున్న సమయంలో భగత్ సింగ్ తో పాటు ఆయనను అరెస్ట్ చేశారు.తన కళ్ళముందే భగత్ సింగ్ ను ఉరితీయడం చూసి హతాసుడైనాడు. 1932లో విడుదలైన తర్వాత ఇంజనీరింగ్ చదవాలని ఇంగ్లండ్ పయనమైనాడు. పేరు మార్చుకుంటూ జనరల్ ఓ డయ్యర్ ను వెంటాడసాగాడు.. దీనికోసం చాలా కష్టాలు పడ్డాడు. ఆకలితో నిద్రలేని ఎన్నో రాత్రులు గడిపాడు. ఒకరోజు ఓ డయ్యర్ ఒక కాన్ఫరెన్స్ కు హాజరుకాబోతున్నట్లు సమాచారం అందిందతనికి. ఎంతో కష్టపడి ఎంట్రీ పాస్ సంపాదించాడు...ఒకపుస్తకంలో పిస్టల్ పట్టేటట్లు కాగితాలను కత్తించి అందులో దానిని దాచాడు. ఏమీ ఎరగనట్లు ఓ డయ్యర్ సభకు వెళ్ళాడు. సభలో ఓ డయ్యర్ ను వీరుడు,ధీరుడంటూ పొగిడేస్తున్నారు...అది వింటున్న ఆ యువకుడి రక్తం సలసలలాడసాగింది. జలియన్ వాలా బాగ్ లో అమాయకుల ఆర్తనాదాలు గుర్తుచ్చాయి..రక్తమడుగులో గిలగిలకొట్టుకుంటూ ప్రాణాలిడుస్తున్న అభాగ్యులు గుర్తుకొచ్చారు..ఇంతలో డయ్యర్ ప్రసంగం ముగిసింది. ఆయనను అభినందించాడానికి జనాలు ఆయన దగ్గరకు వెళుతున్నారు. ఆ యువకుడి కూడా గంభీరంగా లేచి పుస్తకం చేతబట్టుకొని డయ్యర్ దగ్గరకు వెళుతున్నాడు. నిశితంగా గమనిస్తున్న ఓ డయ్యర్ ఆ యువకుడి వేషధారణను చూసి ఏదో గుర్తుకొస్తున్నట్లు అనిపించి అప్రమత్తమయ్యే లోపలే పుస్తకంలోని పిస్టల్ మెరుపువేగంతో తీయడం,అంతే వేగంతో ఓ డయ్యర్ పై గుళ్ళ వర్షం కురిపించడం జరిగిపోయింది. జనరల్ ఓ డయ్యర్ నేలకొరిగాడు. ఎవరినైతే నా బానిసలు..వారి ప్రాణాలు నేను పెట్టిన బిక్ష అంటూ జలియన్ వాలాబాగ్ కాల్పుల తర్వాత గర్వంగా అన్నాడో...ఆ సంఘటనలోని వ్యక్తి చేతిలోనే ప్రాణాలు విడిచాడు.ఇది 1940 జూలై 13న జరిగింది.ఓ.డయ్యర్ ను చంపిన తరువాత ఈయనను చంపడానికే నేను ఇన్నిరోజులు బతికాను. ఇంక నన్ను ఏమైనా చేసుకోండి అంటూ లొంగిపోయాడాయువకుడు... ఇంతకీ ఆ యువకుడి పేరేమిటో తెలుసా? షంషేర్ ఉద్దామ్ సింగ్... ఆ విప్లవవీరుడి వర్ధంతి సందర్భంగా.. అమర వీరునికి నమః సుమాంజలి!!!ఉద్దమ్ సింగ్ పంజాబ్ లోని సంగ్రూర్ జిల్లా లోని సునం తెహసీల్ కు చెందిన కలన్ గ్రామంలో డిసెంబర్ 26 1899న జన్మించాడు..1940 జూలై 31 (వయసు 40) కారాగారము, యునైటెడ్ కింగ్డమ్ లో ఉరితీయబడ్డారు. కోర్టులో ఉదంసింగ్ ప్రసంగం.. నేనే చేశాను ఈ హత్య ఎందుకు అంటే అతని మీద నాకు పగ నేను అతనిని చంపే అంత తప్పు చేసాడు నా దెశ ప్రజల ఆత్మను భంగపరచాడు అందుకనే వాడిని చంపి వేసాను అందుకోసం 21 సం!! లు వేచి చూసాను నేను ఈ పని చేసినందుకు సంతోషంగా ఉన్నాను నేను మరణంకు భయపడలేదు. నేను నా దేశం కోసం మరణిస్తున్నాను.

# ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




వినుకొండ టౌన్ జూలై 30 తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ కి సమాధానం ఇవ్వకుండా ఉండటం అనేది ప్రతి మనిషికి ఉండే హక్కని భారతీయ రిజర్వ్ బ్యాంకు చెప్తుందని వినుకొండ మున్సిపల్ కమిషనర్ ఎం.సుభాష్ చంద్రబోస్ అన్నారు. స్థానిక వినుకొండ మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు భారతీయ రిజర్వు బ్యాంక్ వారి సౌజన్యంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్( ఖాతాదారుల చైతన్య మరియు అవగాహన సదస్సు) పై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కమిషనర్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక నేరాలు చేసేవారితో పాటుగా మోసపోయే వాళ్ళు కూడా ఎక్కువయ్యారని, కాబట్టి సోషల్ మీడియాలో వచ్చే ప్రతి విషయాన్ని నమ్మకూడదని, ప్రైవేట్ వ్యక్తులను నమ్మి మోసపోకూడదని అన్నారు. ఈ వర్క్ షాప్ కి అధ్యక్షత వహించిన ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ మాట్లాడుతూ సిబిల్ స్కోర్ తో ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఎవరైతే ప్రభుత్వ బ్యాంకు సేవలను సక్రమంగా ఉపయోగించుకుంటారో, వారు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందుతారని అన్నారు.స్థానిక వినుకొండ బ్రాంచ్ కెనరా బ్యాంక్ మేనేజర్ తేజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జన్ ధన్ ఖాతాతో పాటుగా ప్రదానమంత్రి జీవన్ జ్యోతి, సురక్ష, అటల్ పెన్షన్ యోజన లాంటి ఇన్సూరెన్సులు కలిగి ఉండటం వలన ఆపద మరియు ప్రమాద సమయంలో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. స్థానిక బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ కౌశిక్ మాట్లాడుతూ వ్యవసాయ అవసరాల కోసం ప్రభుత్వ బ్యాంకులను ఉపయోగించుకోవాలని, బ్యాంకులో అవసరానికి మించి అప్పులు చేయకూడదని, ఖచ్చితమైన లావాదేవీలు నడపాలని, బ్యాంకులో డిఫాల్టర్ గా ఉండకూడదని, ప్రభుత్వ బ్యాంకుల్లో తక్కువ వడ్డీలకే రుణాలు పొందవచ్చని అన్నారు. మెప్మా సిటీ మిషన్ మేనేజర్ ఉమర్ వలి మాట్లాడుతూ మహిళలు పొదుపు సంఘాల ద్వారా తీసుకున్న డబ్బుని వ్యాపార నిమిత్తం ఉపయోగించుకొని మంచి అభివృద్ధిని సాధించి తోటి వారికి ఆదర్శంగా ఉండాలని అన్నారు.ఔత్సాహిక పారిశ్రామిక వేత్త విప్పర్ల విజయభాస్కర్ మాట్లాడుతూ ప్రతి చిన్న వ్యాపారాన్ని పెద్ద వ్యాపారంగా మలచగల శక్తి మహిళలకు మాత్రమే ఉందని, వారు తలచుకుంటే సాధించలేనిది వుండదని అన్నారు. ల్యాంప్ సంస్థ రిసోర్స్ పర్సన్ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంపాదించిన డబ్బుని ప్రభుత్వ బ్యాంకుల్లో మాత్రమే దాచుకొని, అనవసర ఖర్చులు చేయకుండా సమర్థవంతంగా కుటుంబం నిమిత్తం మాత్రమే వాడుకోవాలని అన్నారు. ల్యాంప్ సంస్థ రిసోర్స్ పర్సన్ బాజీ మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా పొందే రుణాలు సద్వినియోగం చేసుకొని మీ కుటుంబాన్ని అభివృద్ధి పథంలో ఉంచాలని, ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అన్నారు. ల్యాంప్ సంస్థ రిసోర్స్ పర్సన్ తురకా మంగయ్య మాట్లాడుతూ ఆర్థిక నేరాలు జరిగితే 1930 కి కంప్లయింట్ చేయాలని, మన ఫోన్లో వచ్చే ఓటిపిలను ఇతరులతో పంచుకోకూడదని అన్నారు. ఈ కార్యక్ర ˇమం లో మున్సిపల్ మేనేజర్ వెంకటరావు, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు కృష్ణారెడ్డి, ప్రశాంతి, శ్రావణకుమారి, మెప్మా రిసోర్స్ పర్సన్లు ఝాన్సీరాణి, ఉషారాణి మొదలగు వారు పాల్గొన్నారు....

# వేజ్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

ర్యాలీఆత్రేయపురం జూలై30 ర్యాలీ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు వేజ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బోస్కో సేవా కేంద్రం వీ లీడ్ వారి సహకారంతో అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం సంస్థ డైరెక్టర్ పోతుమూడి శేషారత్నం అధ్యక్షతన జరిగిన కార్యక్రమములో మాట్లాడుతూ ఈ రోజు దీనికి వ్యతిరేకంగా ఏటా జులై 30న 'ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం'గా నిర్వహిస్తారు. మానవ అక్రమ రవాణా గురించి అవగాహన కల్పించడంతోపాటు దానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన ఆవశ్యకత గురించి ప్రజలను చైతన్యపరచడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం గా వివరించారు.ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్యామల మాట్లాడుతూ వ్యవస్థీకృత నేరాల కారణంగా మానవ అక్రమ రవాణా ప్రపంచవ్యాప్త ముప్పుగా కొనసాగుతోంది. ప్రతి సంవత్సరం ఎక్కువ మంది బాధితులు ఎక్కువ దూరాలకు, ఎక్కువ హింసతో, ఎక్కువ కాలం పాటు మరియు ఎక్కువ లాభం కోసం అక్రమ రవాణా చేయబడుతున్నారు. 2020 నుండి 2023 వరకు, ప్రపంచవ్యాప్తంగా 200,000 కంటే ఎక్కువ మరియు బలవంతంగా శ్రమ కోసం అక్రమ రవాణా చేయబడిన వారిలో 35 శాతం మంది మహిళలే. సాయుధ సమూహాలు పౌరులను దోపిడీ చేయడంతో మరియు అక్రమ రవాణాదారులు బలవంతంగా స్థానభ్రంశం చెందిన ప్రజలను లక్ష్యంగా చేసుకోవడంతో సంఘర్షణ దుర్బలత్వాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది అని తెలిపారు .



# జనాల్లోకి మంత్రులు...

## సీనియర్లు చివరి ప్రయత్నాలు

విజయవాడ, జూలై 30, ఏపీలోమంత్రులు ఒక రకమైన భయం కనిపిస్తోంది. వారిలో స్పష్టమైన మార్పు కనిపిస్తుండడం విశేషం. 'మారండి లేకుంటే మార్చేస్తాను' అన్న సీఎం చంద్రబాబు హెచ్చరిక వారిలో గట్టిగానే పని చేస్తోంది. మంత్రులు నేరుగా ప్రజల్లోకి వెళ్లడంతో పాటు కీలక ప్రకటనలు చేస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థి వైసీపీకి గట్టి హెచ్చరికలే జారీ చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మంత్రుల కదలికలు మారాయి. ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొంటున్నారు. మారుమూల గ్రామాలకు సైతం వెళుతున్నారు. అయితే ఇదంతా సీఎం చంద్రబాబు హెచ్చరికల వల్లే సాధ్యమైందన్న టాక్ వినిపిస్తోంది. మారకపోతే మార్చేస్తాను అంటూ హెచ్చరికలే మంత్రులతో పని చేయిస్తున్నాయి అన్న టాక్ వినిపిస్తోంది. మంత్రుల దూకుడు చూస్తుంటే.. వారంతా సేఫ్ జోన్ లోకి వచ్చేందుకు ఆరాటపడుతున్నట్లు అర్థమవుతోంది.సోషల్ మీడియా వచ్చాక క్షణాల్లో వార్తలు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణ పై తెగ ప్రచారం నడుస్తోంది. ఏకంగా ఎనిమిది మంది మంత్రులపై వేటు వేస్తారని టాక్ నడుస్తోంది. ఇలా తొలగింపు జాబితాలో ఉన్న మంత్రులు వీరేనంటూ నేరుగా ప్రకటిస్తున్నారు. దీంతో ఈ జాబితాలో ఉన్న మంత్రులు ఆందోళనకు గురవుతున్నారు. మంత్రి పదవి చేపట్టి ఏడాదికే పదవులు ఊడిపోతే.. తమ రాజకీయ జీవితానికే మాయని మచ్చగా మిగిలిపోతామని ఎక్కువమంది భయపడుతున్నారు. అందుకే కాలికి బలపం పట్టుకొని మరి నియోజకవర్గాల్లో తిరుగుతున్నారు. తమ జిల్లాల్లో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అయితే నిత్యం నిఘా వర్గాలు ప్రభుత్వానికి నివేదికలు ఇస్తున్నాయి. దీంతో తామంతా సేఫ్ జోన్ లోకి వస్తామని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారుప్రస్తుతం రాష్ట్రమంతటా సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో మంత్రులంతా పాల్గొంటున్నారు. మహిళా మంత్రులు సైతం ఉత్సాహంగా హాజరవుతున్నారు. ఈ శాఖ, ఆ శాఖ అన్న తేడా లేకుండా.. అన్ని శాఖల మంత్రులు ప్రజల్లోకి వస్తున్నారు. ప్రస్తుతం ఏపీ క్యాబినెట్లో 24 మంది మంత్రులు ఉన్నారు. అందులో జనసేన నుంచి ముగ్గురు, బిజెపి నుంచి ఒకరు ఉన్నారు. మిగతా 19 మంది తెలుగుదేశం పార్టీకి చెందిన వారే. అయితే ప్రధానంగా ఉత్తరాంధ్ర నుంచి ఓ ఇద్దరూ.. ఉభయగోదావరి జిల్లాల నుంచి మరో ఇద్దరూ.. కోస్తాంధ్ర పరిధిలో మరో ఇద్దరు.. రాయలసీమ నుంచి ఇద్దరు మంత్రులు సర్వేల్లో వెనుకబడ్డారని.. వీరందరిపై వేటు వేస్తారని సోషల్ మీడియాలో ప్రచారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో సీనియర్లు సైతం ఎవరికి వారుగా మంత్రి పదవులు దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఇదంతా మంత్రుల్లో కలవరం పెంచేలా ఉంది. అందుకే సీఎం ఆదేశించినట్లు ప్రజల మధ్యకు వెళ్లేందుకు సూపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని వాడుకుంటున్నారు.ప్రస్తుతం సీనియర్ మంత్రులుసైతం చురుగ్గానే పాల్గొంటున్నారు. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి హెచ్చరికలే పంపుతున్నారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబుతో పాటు మరో ముగ్గురు మంత్రులు సింగపూర్ పర్యటనలో ఉన్నారు. దీంతో మిగిలిన 16 మంది మంత్రులు జిల్లాల పర్యటనలో బిజీగా ఉన్నారు. మంత్రివర్గ విస్తరణ ప్రచారం ఒకవైపు.. సీనియర్ల ప్రయత్నాలు ఇంకోవైపు వారిలో కలవరానికి గురిచేస్తున్నాయి. అందుకే రెడ్, ఆరెంజ్ జోన్ నుంచి గ్రీన్ జోన్లోకి వచ్చేందుకు మంత్రులు తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు. కనీసం ఆరెంజ్ జోన్లోకి వచ్చినా.. తాము సేఫ్ జోన్ లోకి వస్తామని భావిస్తున్నారు. చూడాలి వారి ప్రయత్నాలు ఎంత వరకు వర్క్ అవుతాయో..?

# కాషాయ గూటికి వెల్లంపల్లి

విజయవాడ, జూలై 30, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరుస ఎదురు దెబ్బలు తప్పడం లేదు. ఆ పార్టీ ఓడిపోయిన తర్వాత చాలామంది నేతలు గుడ్ బై చెప్పారు. కూటమి పార్టీల్లో చేరారు. మరోవైపు కూటమి ప్రభుత్వం కేసులతో వెంటాడుతోంది. దీంతో కొంతమంది నేతలు సైలెంట్ అయ్యారు. మరికొందరు సొంత వ్యాపారాల్లో నిమగ్నమయ్యారు. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే 12 మంది అరెస్టు అయ్యారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అరెస్టు జరిగింది. తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి దేనిని ప్రచారం నడుస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చాలా ఆందోళనతో ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో కొంతమంది పక్క చూపులు చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. విజయవాడకు చెందిన ఓ మాజీ మంత్రి ఏకంగా బిజెపిలోకి వెళ్లేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. పూర్వాశ్రమంలో స్నేహితులైన నేతల



ద్వారా బిజెపిలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. అదే కానీ జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దారుణ దెబ్బ పడటం ఖాయం.మొన్నటి ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేశారు వెల్లంపల్లి శ్రీనివాస్. కానీ ఆయన బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి చేతిలో ఓడిపోయారు. అయితే ఓటమి నాటి నుంచి ఆయనలో ఒక రకమైన మార్పు కనిపిస్తోంది. వైసిపి హయాంలో దూకుడుగా వ్యవహరించినందున కూటమికి తప్పకుండా టార్గెట్ అవుతానని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే బిజెపిలో చేరేందుకు ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు విజయవాడ పొలిటికల్ సర్కిల్లో ప్రచారం జరుగుతోంది. గతంలో బిజెపిలో పని చేసిన సమయంలో పివిఎన్ మాధవ్ మంచి స్నేహితుడు. ప్రస్తుతం ఏపీ బీజేపీ అధ్యక్షుడు కావడంతో.. వెల్లంపల్లి ఆయన ద్వారా ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. హైదరాబాదులో ఇద్దరి చర్చలు పూర్తయ్యాయని.. వెల్లంపల్లి బిజెపిలోకి వెళ్లడం ఖాయమని పొలిటికల్ సర్కిల్లో ప్రచారం అయితే మాత్రం జరుగుతోంది.ప్రజారాజ్యం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు వెల్లంపల్లి శ్రీనివాస్. 2009లో ప్రజారాజ్యం పార్టీ తరఫున విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం బిజెపిలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా మరోసారి పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. కానీ ఆ ఎన్నికల్లో ఓడిపోయారు. 2016లో వైసీపీలో చేరారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. జగన్ క్యాబినెట్లో మంత్రి అయ్యారు. అయితే ఈ ఎన్నికల్లో ఓటమితో ఫుల్ సైలెన్స్ పాటిస్తున్నారు. మునుపటి మాదిరిగా వైసిపి లో యాక్టివ్ గా లేరు. అందుకే బిజెపిలో చేరతారని ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# నకిలీ సంతానోత్పత్తి కేంద్రాలపై నిఘా

విజయవాడ, జూలై 30, తెలుగు రాష్ట్రాల్లో బయటపడిన నకిలీ సంతానోత్పత్తి కేంద్రం స్కామ్ తీవ్ర సంచలనంగా మారింది. దానితో రాష్ట్రంలో సంతానోత్పత్తి సేవలందిస్తున్న పలు కేంద్రాల(ఫెర్టిలిటీ సెంటర్స్ ) పని తీరును క్షుణ్ణంగా పరిశీలించి వివిధ అంశాలకు సంబంధించి ఒక సమగ్ర నివేదికను అందించాలని ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ కేంద్రంగా సంతానోత్పత్తి సేవలందిస్తున్న ఒక ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాలకు పాల్పడుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా తనిఖీలు చేపట్టాలని ఆదేశాలిచ్చారు. జిల్లా స్థాయిలో ఆసుపత్రుల స్థాపనకు డిఎమ్ హెచ్ఓ లు ( డిస్ట్రిక్ట్ హెల్త్ అండ్ మెడికల్ ఆఫీసర్స్ అనుమతులు మంజూరు చేస్తారుతదనంతరం నిర్వహణ నియమాల మేరకు పని చేసే విషయాన్ని కూడా డిఎమ్‌హెచ్ఓలు పర్యవేక్షించి, నియమాలను ఉల్లంఘించే ఆసుపత్రులపై తగు చర్యలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారుఅధికారిక సమాచారం మేరకు రాష్ట్రంలో పని చేస్తున్న సంతానోత్పత్తి కేంద్రాల సంఖ్య , గూగుల్ ద్వారా వెతికినపుడు వచ్చిన ఫెర్టిలిటీ సెంటర్ల సంఖ్యలో వ్యత్యాసమున్నట్లు ప్రభుత్వానికి తెలిసింది. రాష్ట్రంలో డిఎమ్‌హెచ్ఓ లు మొత్తం ఎన్ని కేంద్రాలకు అనుమతులిచ్చారు, అనుమతులు లేకుండా ఎన్ని పనిచేస్తున్నాయి, 2024-25 లో ఆయా జిల్లాల్లో ఎన్ని కేంద్రాలను పరిశీలించారు, లైసెన్స్ లేకుండా పనిచేస్తున్న కేంద్రాలు ఎన్ని తేలాయి, ఆయా ఫెర్టిలిటీ సెంటర్ల పనితీరుపై ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, వాటిపై ఏమి చర్యలు తీసుకున్నారు , ఎన్ని కేంద్రాలకు అనుమతులు నిరాకరించారు, నియమాలమేరకు ఈ ఫెర్టిలిటీ సెంటర్లు పనిచేసేలా చూడటానికి ఏమి చేపట్టారు అనే అంశంపై సమగ్ర నివేదికను అందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు ఎన్ టీ అర్ జిల్లా డి ఎమ్ హెచ్ ఓ విజయవాడలో పనిచేస్తున్న యూనివర్సల్ హెల్త్ కేర్ సెంటర్ పై తమ బృందంతో కలసి తనిఖీకి వెళ్లగా ఆ కేంద్రం మూసి ఉన్నట్లు డి ఎమ్ హెచ్ ఓ డా. సుహాసిని మంత్రి కార్యాలయానికి తెలిపారు. అక్రమాల ఆరోపణలతో అరెస్ట్ అయిన డా. నమ్రత పేరిటనే యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ మంజూరు అయిందని, తనిఖీ సమయానికి ఈ సెంటర్ సిబ్బంది ఎవరు లేకుండా మూసి ఉండటం అనుమానాలకు దారి తీస్తోందని, ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు చేపడతారని డిఎమ్ హెచ్ ఓ తెలిపారు. జరుగుతున్న పరిణామాలతో రాష్ట్రంలో ఎన్ని నకిలీ సంతానోత్పత్తి కేంద్రాలు ఉన్నాయో అన్న అనుమానం ప్రజల్లో కలుగుతోంది. అయితే పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి నకిలీ ఫెర్టిలిటీ సెంటర్లపై రైలు తీసుకుంటామని వైద్యశాఖ హామీ ఇస్తోంది.

# జగన్ లో మార్పు ఏంటో



విజయవాడ, జూలై 30, వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ నేతలతో సమావేశం అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన నుదుటన బొట్టుతో రావడం చాలా మందిని ఆశ్చర్య పరిచింది. పూజల్లాంటివి ఏమైనా చేసిన తర్వాత పురుషులు ఇలా బొట్లు పెట్టుకుంటారు. లేకపోతే ఆలయానికి వెళ్లినప్పుడు పెట్టుకుంటారు. ఇతర సందర్భాల్లో పెట్టుకోవడం తక్కువ. కానీ అలా ఆలయానికి లేదా పూజలు చేసి రావడం ఉండదు. అందుకే ఆయన బొట్టు ప్రత్యేకంగా అందరి దృష్టిని ఆకర్షించింది. పీఏసీ భేటీలో జగన్ కీలక ప్రకటనలు చేశారు. పార్టీ తరఫున త్వరలో యాప్ విడుదల చేయబోతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ వేధింపులు, అన్యాయం జరిగినా వెంటనే యాప్‌లో నమోదు చేయొచ్చునని తెలిపారు. తగిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయొచ్చునని కంప్లైంట్ ఆటోమేటిగ్గా మన డిజిటల్ సర్వర్‌లోకి వస్తుందన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫిర్యాదులను పరిశీలిస్తామని.. ఫిర్యాదులను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయమని భరోసా ఇచ్చారు. చంద్రబాబు ఏదైతే నాటారో అదే చెట్టవుతుందని.. రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆరోపించారు. పార్టీ సీనియర్ నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారన్నారు. ఇదే సాంప్రదాయం కొనసాగితే టీడీపీలో అందరూ జైలుకెళ్లాల్సిందేనని హెచ్చరించారు. మిథున్‌రెడ్డి అరెస్ట్ బాధాకరమని.. రాష్ట్రంలోని అంశాలకు మిథున్‌రెడ్డికి ఏం సంబంధం ఉందన్నారు. మిథున్ రెడ్డి తండ్రి పెద్దిరెడ్డి ఆ శాఖను చూడలేదని.. కేవలం వేధించాలన్న ఉద్దేశంతో తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. చంద్రబాబు కంట్లో చెవిరెడ్డి నలుసులా మారాడని.. అందుకే తప్పుడు కేసు పెట్టి చెవిరెడ్డిని అరెస్ట్ చేశారన్నారు. చెవిరెడ్డి కొడుకును కూడా జైల్లో పెట్టాలని కుట్ర పన్నారన్నారు. నందిగం సురేష్ సాధారణ స్థాయి నుంచి ఎంపీగా ఎదిగారు -గట్టిగా ప్రశ్నిస్తున్నాడని 191 రోజులు జైల్లో పెట్టారు. కాకాణిపై కూడా అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. ఇప్పుడు మళ్లీ మాజీ మంత్రి అనిల్‌పై తప్పుడు కేసు పెట్టారన్నారు. లేని అక్రమాలు చూపి తప్పుడు కేసులు పెడుతున్నారు - పార్టీలో క్రియాశీలకంగా ఉన్నవారిపై కేసులు పెడుతున్నారని ప్రజల తరపున ప్రశ్నించకుండా చేయాలనేదే బాబు ఉద్దేశమని జగన్ అన్నారు. రాష్ట్రంలో అసలు పరిపాలనే కనిపించడం లేదన్నారు. సూపర్ సిక్స్ సహా ఏ హామీ అమలు చేయలేదని.. పాలనలో ఘోర వైఫల్యం చెందారు కాబట్టే ఈ తప్పుడు కేసులు అని ఆరోపించారు. మాజీ మంత్రి రోజాపై తీవ్రంగా దుర్భాషలాడారు.. బీసీ మహిళ, జడ్పీ ఛైర్ పర్సన్ హారికపై నేరుగా దాడులు చేశారన్నారు. వైసీపీలో ఉన్న మహిళలకు ఆత్మగౌరవం ఉండదా అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. నల్లపరెడ్డిపై హత్యాయత్నమే లక్ష్యంగా దాడులు చేశారు. మాజీ ఓఒం పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లలేకపోతున్నారు - ఏకంగా సీఐ గన్ చూపి భయపెట్టే ప్రయత్నం చేశారు- కొంతమంది పోలీస్ అధికారులు అవినీతిలో భాగస్వామ్యం అయ్యారని ఆరోపించారు.

# కేబినెట్ లోకి ఎమ్మెల్సీ గ్రీష్మ..?

కడప, జూలై 30, ఏపీలో మంత్రివర్గ విస్తరణ పై రకరకాల చర్చ నడుస్తోంది. జూనియర్లను తప్పించి సీనియర్లకు అవకాశం ఇస్తారని ప్రచారం జరుగుతోంది. విపక్ష వైసిపిని ఎదుర్కోవడంలో మంత్రులు వెనుకంజలో ఉన్నారని సీఎం చంద్రబాబు అసహనంతో ఉన్నట్లు టాక్ నడుస్తోంది. అందుకే ఓ నలుగురు మంత్రులను తప్పించి.. ఫైర్ బ్రాండ్లను క్యాబినెట్ లోకి తీసుకుంటారని గత కొంతకాలంగా విస్తృతమైన చర్చ నడుస్తోంది. అయితే ఈ ప్రచారాన్ని తెలుగుదేశం పార్టీ ఖండించింది. అయితే సాధారణంగా తెలుగుదేశం పార్టీలో ఒక ఆనవాయితీ కొనసాగుతూ వస్తోంది. ఏదైనా అంశంపై లీకులు ఇచ్చి.. ప్రచారం జరిగేలా చేస్తారు. దానిపై వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటారు. ఇప్పుడు మంత్రివర్గ విస్తరణకు సైతం చంద్రబాబు మొగ్గ చూపిన నేపథ్యంలో రకరకాల చర్చ అయితే సాగుతోంది. అయితే ఈసారి శాసనమండలి నుంచి మంత్రివర్గంలోకి ఒకరిద్దరిని తీసుకుంటారని తెలుస్తోంది. అదే జరిగితే ఎవరికి ఇస్తారు అనేది ఇప్పుడు ప్రశ్న.2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీ. ఆ సమయంలో చంద్రబాబు సీనియర్ నేతలను మంత్రులుగా తీసుకున్నారు. యనమల రామకృష్ణుడు తో పాటు పొంగూరు నారాయణ ఎమ్మెల్సీలుగా ఉండేవారు. వారిని క్యాబినెట్ లోకి తీసుకున్నారు చంద్రబాబు. ఇద్దరూ సీనియర్ నేతలే. టిడిపి ఆవిర్భావం నుంచి యనమల రామకృష్ణుడు సేవలందిస్తూ వచ్చారు. ఒక్కసారి మాత్రమే స్పీకర్ గా పని చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన ప్రతిసారి మంత్రి అవుతూ వచ్చారు. అయితే 2014 ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు. ఎమ్మెల్సీగా ఉండగా మంత్రివర్గంలోకి తీసుకున్నారు. మరోవైపు పార్టీకి విస్తృత సేవలు అందించినందుకు నేరుగా మంత్రివర్గంలోకి నారాయణను తీసుకొచ్చారు. తరువాత ఎమ్మెల్సీ ని చేశారు.అయితే ఈసారి టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది. కానీ శాసనమండలి నుంచి ఎవరిని క్యాబినెట్లోకి తీసుకోలేదు.

# 13.5 లక్షల వజ్రం

కర్నూలు జూలై 30, కర్నూలు జిల్లాలోని తుగ్గలి మండలం మరోసారి వజ్రాల వార్తలతో హైలైట్ అయింది. దిగువ చింతలకొండ గ్రామానికి చెందిన ఓ రైతు రెండు రోజుల క్రితం పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా విలువైన వజ్రాన్ని కనుగొన్నాడు. తాజా సమాచారం ప్రకారం, ఆ వజ్రాన్ని సోమవారం విక్రయించగా అదే మండలం చెన్నంపల్లికి చెందిన కొత్త వ్యాపారి రూ.13.5 లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలిసింది. ప్రాంతంలో వజ్రాల లభ్యత కొత్తది కాదు. జొన్నగిరి, పగిడిరాయి, జి.ఎర్రగుడి, తుగ్గలి, ఉప్పర్లపల్లి వంటి గ్రామాల రెవెన్యూ పొలాల్లో ఇటీవలి కాలంలో వజ్రాలు కనిపిస్తూ ఉన్నాయి. అయితే, ఈ ఏడాది కొత్తగా పెండేకల్లు, డీసీకొండ ప్రాంతాల్లో కూడా వజ్రాల కలిక తెలియడం విశేషం.గతంలో కూడా రాంపల్లి గ్రామంలో ఇద్దరు రైతులు వజ్రం కనుగొనగా, దానిని విక్రయించిన తర్వాత లాభం పంచుకునే విషయంలో తలెత్తిన విభేదాల నేపథ్యంలో పోలీసులు ఆ వజ్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అధికారులు దానిని కూడా తమ అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ వజ్రాలు ఎంత విలువైనవైనా సరే, వాటిని స్థానిక వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా జొన్నగిరి, పెరవలి, గుత్తి, అనంతపురం ప్రాంతాల నుంచి వ్యాపారులు కలసి వచ్చి రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు వజ్రాలు తీసుకుపోతున్నట్లు చర్చ నడుస్తోంది.



# రాజమండ్రిలో ఫ్యామిలీ మల్టీప్లెక్స్

రాజమండ్రి, జూలై 30, ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో సినిమా చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. ప్రకృతి వేదిక అనే సంస్థ దేశంలోనే మొదటిసారిగా, కొత్తగా విడుదలయ్యే సినిమాలను కూడా చూపించే ప్రైవేట్ సినిమా థియేటర్లను ప్రారంభించింది. ఇవి కేవలం ఫ్యామిలీలు, ఫ్రెండ్స్ గ్యాంగ్స్ కోసం ప్రత్యేకంగా బుక్ చేసుకోవచ్చు. ఇది సినిమా చూసే అనుభూతిని పూర్తిగా మార్చబోతోంది. క్యూబ్ సినిమా టెక్నాలజీస్‌తో కలిసి, ప్రకృతి వేదిక తమ కాంప్లెక్స్‌లోనే రెండు ప్రత్యేకమైన 20 సీట్ల లగ్జరీ థియేటర్లను అందుబాటులోకి తెచ్చింది. ఇందులో ఒక వైపు సొంతంగా సినిమా చూస్తున్నామనే ఫీలింగ్, మరోవైపు కొత్త సినిమా మొదటి రోజు చూసే థ్రిల్ రెండూ ఉంటాయి. ఈ కొత్త కాన్సెప్ట్‌ను మినీ మల్టీప్లెక్స్ అని పిలుస్తున్నారు. ఇందులో రెండు వేర్వేరు స్క్రీన్‌లు ఉంటాయి. ఒక్కో స్క్రీన్‌ను ఒకే కుటుంబం లేదా ఒకే గ్రూప్ బుక్ చేసుకోవచ్చు. దీనివల్ల ప్రేక్షకులు కొత్త సినిమాలను జనాల రద్దీ లేకుండా, చాలా సౌకర్యంగా చూడొచ్చు. డిజిటల్ సినిమా సొల్యూషన్స్‌లో ముందున్న క్యూబ్ సినిమా టెక్నాలజీస్‌తో కలిసి పని చేయడం వల్ల, ఇక్కడ సినిమా హాల్‌లో ఉండే అద్భుతమైన సౌండ్, పిక్చర్ క్వాలిటీతో పాటు, సినిమా డిస్ట్రిబ్యూటర్ల నెట్‌వర్క్‌తో నేరుగా అనుసంధానమై ఉంటుంది. భారతదేశ వినోద మార్కెట్‌లో ఇది ఒక పెద్ద మార్పు. చాలా చోట్ల ప్రైవేట్ స్క్రీనింగ్ రూమ్‌లు ఉన్నా, వాటిలో సొంతంగా ఓటీటీ నుంచి తెచ్చుకున్న సినిమాలు మాత్రమే చూడగలం. కానీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి సినిమాలను వాణిజ్యపరంగా ప్రదర్శించడానికి లైసెన్స్ పొందిన మొదటి సంస్థ ప్రకృతి వేదిక. అంటే, డిస్ట్రిబ్యూటర్లు విడుదల చేసే కొత్త సినిమాలను చట్టబద్ధంగా ఇక్కడ చూపించవచ్చు. ప్రకృతి వేదిక వ్యవస్థాపకుడు జి.వి. శ్రీరాజ్ మాట్లాడుతూ.. "ఈ కమర్షియల్ లైసెన్స్ పొందడం, క్యూబ్ సినిమా లాంటి పెద్ద సంస్థతో కలిసి పని చేయడం చాలా ముఖ్యం. దీనివల్ల మేము అధికారికంగా సినిమా డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ లో భాగమయ్యాం. దేశంలోనే ఈ లెవల్లో మొదటిసారిగా, చట్టబద్ధమైన, మంచి క్వాలిటీ ఉన్న సినిమా చూసే అనుభవాన్ని అందిస్తున్నాం" అని చెప్పారు కుటుంబాలు, స్నేహితుల బృందాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారతదేశంలో ఇది మొట్టమొదటి కమర్షియల్ థియేటర్. అంతేకాదు, థియేటర్ లోపల ఆహారంతో పాటు ఆల్కహాల్ అందించడానికి కూడా ఏపీ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ నుంచి లైసెన్స్ పొందడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది ప్రస్తుతం పరిశీలనలో ఉంది. ఈ ప్రాజెక్ట్‌ను నడిపించే వ్యక్తి జి.వి. శ్రీరాజ్. క్యూబ్ సినిమాతో కలిసి కొత్త సినిమాలను ప్రదర్శించే ఈ ప్రాజెక్ట్‌ను ఆయనే ప్రారంభించారు. ఆయనకు బిజినెస్, టెక్నాలజీ, ప్రజా సంబంధాలపై మంచి అవగాహన ఉంది. మాజీ ఎంపీ జి.వి. హర్ష కుమార్ కుమారుడు కావడంతో, ఆయనకు ప్రాంతీయ పరిపాలన, రాజకీయాలపై మంచి పట్టు ఉంది. శ్రీరాజ్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక కాంగ్రెస్ నాయకుడు, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కూడా పాల్గొన్నారు.శ్రీరాజ్ కంప్యూటర్ సైన్స్‌లో బీ.టెక్, ఇంగ్లాండ్‌లోని లీడ్స్ మెట్రోపాలిటన్ యూనివర్సిటీ నుండి ఎంబీఏ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ఉ పొలిటికల్ సైన్స్ నుండి ఇంటర్నేషనల్ రిలేషన్స్‌లో డిగ్రీ చేశారు. ఈ ప్రాజెక్ట్ సోషల్ మీడియాలో యూట్యూబర్ అన్విత వ్లాగ్స్ ద్వారా చాలా పాపులర్ అయింది. అన్విత జి.వి. శ్రీరాజ్ భార్య. ఈ థియేటర్లు ప్రకృతి వేదిక కాంప్లెక్స్‌లో భాగంగా ఉన్నాయి. ఇక్కడ ఎ3 ఫుడ్ కోర్ట్, ఒక మంచి స్విమ్మింగ్ పూల్, పెళ్లిళ్లు, పార్టీలు, కార్పొరేట్ ఈవెంట్‌ల కోసం పెద్ద ఇండోర్, అవుట్‌డోర్ హాళ్లు కూడా ఉన్నాయి. ఇప్పుడు మొత్తం 20 సీట్ల థియేటర్‌ను బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంది.



# స్పోర్ట్స్ న్యూస్

# అగ్రస్థానంలో అభిషేక్ శర్మ, బుమ్రా, జడేజా

## ఐసీసీ టీ20, టెస్టు ర్యాంకింగ్స్ విడుదల



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్?లో టీమ్ ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ అగ్రస్థానంలో నిలిచాడు. ఆసీస్ ప్లేయర్ ట్రావిస్ హెడ్ (814)ని వెనక్కినెట్టి ఒక స్థానం మెరుగుపర్చుకుని అభిషేక్ (829) టాప్?లోకి దూసుకొచ్చాడు. గత ఏడాది టీ20 ర్యాంకింగ్స్?లో అగ్రస్థానంలో ఉన్న ట్రావిస్ హెడ్, ఇటీవల విండీస్?తో జరిగిన ఐదు టీ20ల సిరీస్?కు దూరమయ్యాడు. దీంతో అతను ఒక స్థానం దిగజారి రెండో స్థానానికి పడిపోయాడు.కాగా, ఐసీసీ బుధవారం టెస్టు, టీ-20 2025 ర్యాంకింగ్స్?ను విడుదల చేసింది. ఇందులో టీమ్ ఇండియా ప్లేయర్లు అదరగొట్టారు. టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజా టెస్ట్ ఫార్మాట్?లో ప్రపంచ నంబర్ వన్ ఆల్ రౌండర్?గా నిలిచాడు. బంగ్లాదేశ్?కు చెందిన మెహిదీ హసన్ మిరాజ్ 305 పాయింట్లతో రెండో ప్లేస్?లో ఉన్నాడు. అతడి కంటే 117 ఎక్కువ రేటింగ్ పాయింట్లు సాధించి 422 పాయింట్లతో జడ్డూ ఫస్ట్?లో నిలిచాడు. మూడో స్థానంలో బెన్ స్టోక్స్, నాలుగో ప్లేస్ ముల్డార్, ఐదో స్థానంలో ప్యాట్ కమిన్స్ ఉన్నారు. మాంచెస్టర్?లో జరిగిన నాలుగో టెస్ట్?లో తన కెరీర్?లో తొలి అంతర్జాతీయ శతకాన్ని నమోదు చేసిన వాషింగ్టన్ సుందర్, ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్?లో ఏకంగా 8 స్థానాలు ఎగబాకి 14వ స్థానంలో ఉన్నాడు. ఈ అద్భుత ప్రదర్శనతో సుందర్ అందరి దృష్టిని ఆకర్షించాడు.ఇక, టెస్టు ర్యాంకింగ్స్?లో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్? జో రూట్ టాప్ ప్లేస్?ను నిలబెట్టుకున్నాడు. టీమ్ ఇండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ మెరుగుపర్చుకుని ఏడో స్థానంలో నిలిచాడు. యశస్వీ జైస్వాల్ మూడు స్థానాలు దిగజారి ఎనిమిదో ర్యాంక్?లో ఉన్నాడు. గిల్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ ఆటగాడు బెన్ డకెట్ ఐదు స్థానాలు ఎగబాకి పదో ర్యాంకుతో సరిపెట్టుకున్నాడు. కివీస్ బ్యాటర్ కేన్ విలియమ్సన్, ఇంగ్లాండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్, ఆసీస్ స్టార్ స్టీవ్ స్మిత్, దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుజా టాప్-5లో ఉన్నారు. టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్?లో టీమ్ ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాప్?లో కొనసాగుతున్నాడు. భారత పేస్ సంచలనం బుమ్రా 898 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. రబాడ, కమిన్స్, హాజిల్ వుడ్, అలీ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. రవీంద్ర జడేజా ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుని 14వ ప్లేస్?లో నిలిచాడు.టీమ్ ఇండియా ఎడమచేతి వాటం బ్యాటర్ అభిషేక్ శర్మ 829 రేటింగ్ పాయింట్లతో ఒక స్థానం ఎగబాకి టాప్?లో ఉన్నాడు. ఆసీస్ బ్యాటర్ హెడ్ 814 పాయింట్లతో ఒక స్థానం దిగబాకి రెండో స్థానంలో నిలిచాడు. తిలక్ వర్మ (3), సూర్యకుమార్ యాదవ్ (6) టాప్-10 లో చోటు దక్కించుతున్నారు. యశస్వీ జైస్వాల్ 2 స్థానాలు దిగబాకి పదకొండో ప్లేస్?లో ఉన్నాడు. బౌలింగ్ విభాగంలో కివీస్?కు చెందిన జాకబ్ డఫ్ఫీ టాప్?లో ఉన్నాడు. వరుణ్ చక్రవర్తి (3), రవి బిష్ణోయ్ (7) స్థానంలో నిలిచారు. టాప్-10లో వీరిద్దరూ టీమ్ ఇండియా బౌలర్లు మాత్రమే చోటు దక్కించుకున్నారు.


# నేడు భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య కీలక టెస్టు

## భారత జట్టు నెగ్గితే సిరీస్ 2-2తో డ్రా

## శార్దూల్ ఠాకూర్‌కు మొండిచేయి!?

## కుల్దీప్ యాదవ్ తుది జట్టులో చేరే వకాశం

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ భారత్ ఓడిపోకూడదంటే నిర్ణయాత్మక చివరి టెస్టులో నెగ్గాల్సి ఉంటుంది. ఓవల్ టెస్టులో భారత జట్టు నెగ్గితే సిరీస్ 2-2తో డ్రా అవుతుంది. లేకపోతే సచిన్ టెండూల్కర్ - అండర్సన్ ట్రోఫీని భారత్ కోల్పోక తప్పదు. భారత క్రికెట్ జట్టు 5వ టెస్ట్ మ్యాచ్ గెలవడం చాలా ముఖ్యం. టెస్ట్ సిరీస్‌లో చివరి టెస్ట్ లండన్‌లోని ఓవల్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతుంది. చివరి టెస్టులో భారత జట్టులో ప్లేయింగ్ 11లో చాలా మార్పులు ఉండవచ్చు. జస్ప్రీత్ బుమ్రా స్థానంలో మరో బౌలర్ ఆడతాడని మాజీ క్రికెటర్ వసీం జాఫర్ భావిస్తున్నాడు. ఇంగ్లాండ్ తో జరగనున్న 5వ టెస్టుకు వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11 టీమ్‌ను ప్రకటించాడు. మాజీ క్రికెటర్ వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11లో అన్షుల్ కంబోజ్‌కు ఛాన్స్ ఇవ్వలేదు. నాల్గవ టెస్ట్‌లో ఆ పేసర్‌కు అరంగేట్రం చేసే అవకాశం వచ్చింది. చివరి జట్టులో అర్ష్‌దీప్ సింగ్‌ను చేర్చాడు. అర్షదీప్ కనుక తుది జట్టులో అవకాశం దక్కించుకుంటే అతడి టెస్ట్ అరంగేట్రం అవుతుంది. ఇదే సిరీస్ లో ఇదివరకే సాయి సుదర్శన్, ఆకాష్ దీప్, అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం చేశారు. సాయి సుదర్శన్‌కు జాఫర్ తన లిస్టులో నమ్మకంతో అవకాశం ఇచ్చాడు. అతను నాల్గవ టెస్ట్ రెండవ ఇన్నింగ్స్‌లో ఖాతా తెరవకుండానే మొదటి ఓవర్‌లో డకౌట్ అయ్యాడు. సిరీస్ లో అరంగేట్రం మ్యాచ్ లోనూ తొలి ఇన్నింగ్స్ డకౌట్ తో మొదలుపెట్టాడు సాయి సుదర్శన్. వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11లో ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌కు అవకాశం ఇవ్వలేదు. అవకాశం వచ్చినా శార్దూల్ ఠాకూర్ ప్రదర్శన కూడా అంత బాగోలేదు. అతను ఈ సిరీస్‌లో ఆడిన 2 టెస్ట్‌లలో కేవలం 2 వికెట్లు మాత్రమే తీశాడు. మొదటి టెస్ట్




రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్లు పడగొట్టాడు. బ్యాటింగ్ లో అతను 3 ఇన్నింగ్స్‌లలో కేవలం 46 పరుగులు మాత్రమే చేశాడు.ఓవల్ క్రికెట్ గ్రౌండ్‌లో భారత జట్టు ఇప్పటివరకూ 15 టెస్ట్‌లు ఆడింది. వీటిలో ఇండియా కేవలం 2 మ్యాచ్‌లలో మాత్రమే గెలవగా, ఇంగ్లాండ్ 5 మ్యాచ్‌లలో ఓడించింది. 1 మ్యాచ్‌లో భారత్ ఈ వేదికలో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. అయితే భారత్ ఇక్కడ ఏకంగా 9 మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. ఇంగ్లాండ్ గడ్డ మీద భారత్ విజయాలు అంత తేలిక కాదని ఏ వేదిక గణాంకాలు చూసినా అదే చెబుతున్నాయి.వసీం జాఫర్ ఎంచుకున్న టీమ్ ఇండియా ప్లేయింగ్ 11శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్.

# టీమిండియా స్టాఫ్ తో పిచ్ క్యూరేటర్ వాదనకు దిగాడు

## అందుకే గంభీర్ మధ్యలో కలుగ జేసుకున్నాడు

## టీమిండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ వివరణ

ఐదో టెస్టు వేదికైన ద ఓవల్ మైదానంలో భారత హెడ్ కోచ్ గౌతం గంభీర్, పిచ్ క్యూరేటర్ ఫోర్టిస్ మధ్య కాస్త వాగ్వాదం తాజాగా జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా టీమిండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ వివరణ ఇచ్చాడు. ప్రాక్టీస్ చేస్తున్న తమ వద్దకు వచ్చిన ఫోర్టిస్ కాస్త దురుసుగా ప్రవర్తించినట్లు పేర్కొన్నాడు. నిజానికి ఐదో టెస్టు వికెట్ ను గంభీర్ అండ్ కో చూస్తుండగా, అక్కడికి వచ్చిన ఫోర్టిస్.. పిచ్ నుంచి రెండున్నర మీటర్ల దూరం ఉండాలని కాస్త ఘాటుగా చెప్పాడు. అలాగే టీమిండియా సపోర్టింగ్ స్టాఫ్ తో కాస్త వాదనకు దిగాడు. దీంతో గంభీర్ మధ్యలో కలుగ జేసుకున్నాడు. ఫోర్టిస్, గంభీర్ మధ్య జరిగిన వాగ్వాదం సోషల్ మీడియాను షేక్ చేసింది. అసలేం జరిగిందో తెలియక క్రికెట్ అభిమానులు చర్చకు దిగారు. సదరు వీడియోపై తమకు తోచిన కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లు చేస్తున్నారు. ఇక క్యూరేటర్ ఫోర్టిస్ తో గంభీర్ కాస్త దీటుగా జవాబిచ్చాడు. తమకేం చేయాలో చెప్ప జాలవని గంభీర్ పేర్కొన్నాడు. నిజానికి పిచ్ ను పరిశీలించడానికి వచ్చిన టీమిండియా సభ్యులు స్పైక్ షూలు ధరించలేదు. మాములు షూలు మాత్రమే వేసుకుని వచ్చారు. దీంతో పిచ్ కు వచ్చిన ఇబ్బందేమీ లేదు. అయినప్పటికీ, ఫోర్టిస్ ఇందులో కలుగజేసుకుని భారత సభ్యలతో వాగ్వాదానికి దిగాడు. దీంతో గంభీర్ కలుగ జేసుకుని, వేలు చూపుతూ కాస్త వార్నింగ్ ఇచ్చాడు. దీంతో ఈ వివాదం మొదలైంది.



మరోవైపు ఫోర్టిస్ వ్యవహార శైలిపై తాము కంప్లైంట్ చేయబోమని టీమ్ మేనెజ్మెంట్ ప్రకటించింది. ఈ వేదికపై ఇంగ్లాండ్, ఇండియా ల మధ్య మ్యాచ్ గురువారం నుంచి ప్రారంభమవుతుంది. ఇప్పటివకే సిరీస్ లో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ లో భారత్ గెలిస్తే, సిరీస్ సమం అవుతుంది. లేకపోతే, 3-1తో ఇంగ్లాండ్ సొంతం అవుతుంది. దీంతో ఈ మ్యాచ్ లో గెలుపు టార్గెట్ గా టీమిండియా బరిలోకి దిగుతోంది. మంగళవారం ప్రాక్టీస్ కు అందరి కంటే ముందుగా సాయి సుదర్శన వచ్చాడు. తొలి టెస్టు తర్వాత నాలుగో టెస్టులో చోటు దక్కించుకున్న సాయి.. చాలా సేపు సాధన చేశాడు. నాలుగో టెస్టులో ఒక అర్ధ సెంచరీతోపాటు డకౌట్ అయ్యాడు. దీంతో ఈ మ్యాచ్ లో రాణించాలని భావిస్తున్నాడు. అలాగే పేసర్ అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్ కూడా చాలాసేపు ప్రాక్టీస్ చేశారు. ఏదేమైనా ఫోర్టిస్ తో గంభీర్ సంవాదం ఒక్కసారిగా టాక్ ఆఫ్ ద టౌన్ గా మారింది.

# బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్ అవుట్!!

## ఐదో టెస్టు కోసం ఇంగ్లాండ్ జట్టు ప్రకటన

ఇంగ్లండ్ భారత్‌తో జరిగే ఐదో టెస్ట్ కోసం తమ ప్లేయింగ్ లెవెన్‌ను ప్రకటించింది. ఆశ్చర్యకరంగా, కెప్టెన్ బెన్ స్టోక్స్ జట్టు నుంచి అవుట్ అయ్యారు. బెన్ స్టోక్స్ స్థానంలో ఓలీ పోప్ ఐదో టెస్ట్‌లో కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. ప్లేయింగ్ లెవెన్‌లో స్టోక్స్ స్థానంలో యువ స్టార్ బ్యాట్స్‌మన్ జాకబ్ బెథెల్‌కు అవకాశం లభించింది. స్టోక్స్‌తోపాటు స్పిన్ ఆల్ రౌండర్ లియామ్ డాసన్ కూడా ఐదో



టెస్ట్ నుంచి వైదొలిగాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదో టెస్ట్ మ్యాచ్ జులై 31 నుంచి ఆగస్టు 4 వరకు లండన్‌లోని కెన్నింగ్‌టన్ ఓవల్‌లో జరుగుతుంది. ఇంగ్లండ్ ఈ టెస్ట్ మ్యాచ్ కోసం నలుగురు ఫాస్ట్ బౌలర్లను తమ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేర్చింది. ఇంగ్లీష్ జట్టులో ఒక్క స్పిన్నర్ కూడా లేకపోవడం కూడా ఆశ్చర్యకరం. అదే సమయంలో, భారత జట్టు ఈ మ్యాచ్‌లో ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది.ఇంగ్లండ్ డేంజరస్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ కూడా ఐదో టెస్ట్ నుంచి దూరమయ్యాడు. అతని స్థానంలో యువ ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేరాడు. మొత్తం నలుగురు ఆటగాళ్లను ఐదో టెస్ట్ నుంచి తొలగించారు. ఇందులో ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్, బ్రైడన్ కార్స్, కెప్టెన్ బెన్ స్టోక్స్, స్పిన్ ఆల్ రౌండర్ జోఫ్రా ఆర్చర్ ఉన్నారు. వీరందరి స్థానంలో జాకబ్ బెథెల్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేరారు. ఐదో టెస్ట్ కోసం ఇంగ్లండ్ ప్లేయింగ్ ఎలెవన్- జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్ (కెప్టెన్), జో రూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్.భారత్, ఇంగ్లండ్ మధ్య టెస్ట్ సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్ట్ మ్యాచ్ లండన్‌లోని కెన్నింగ్‌టన్ ఓవల్‌లో జూలై 31న ప్రారంభమై ఆగస్టు 4 వరకు జరుగుతుంది. ఆతిథ్య ఇంగ్లండ్ సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో ఉంది. సిరీస్‌ను కోల్పోకుండా ఉండాలంటే టీమ్ ఇండియా ఈ మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాలి, ఒకవేళ ఈ టెస్ట్ డ్రాగా ముగిసినా సిరీస్ ఇంగ్లీష్ జట్టుకే దక్కుతుంది.5వ టెస్ట్ కోసం ఇంగ్లాండ్ ఆడే 11: జాక్ క్రాలే, బెన్ డకెట్, ఒల్లీ పోప్ (కెప్టెన్),జో రూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, జామీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, జామీ ఓవర్టన్, జోష్ టంగ్

# ఆస్ట్రేలియా పేసర్ జాన్ హేస్టింగ్స్ చెత్త రికార్డు

వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025 టోర్నమెంట్‌లోని 14వ మ్యాచ్ క్రికెట్ చరిత్రలో ఒక వింత సంఘటన ఎప్పటికీ గుర్తుండిపోతుంది. లీసెస్టర్‌లోని గ్రేస్ రోడ్ మైదానంలో పాకిస్తాన్ ఛాంపియన్స్, ఆస్ట్రేలియా ఛాంపియన్స్ మధ్య జరిగిన ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఛాంపియన్స్ 10 వికెట్ల తేడాతో భారీ విజయం సాధించింది. అయితే, మ్యాచ్ ఫలితం కంటే కూడా ఆస్ట్రేలియా ఛాంపియన్స్ పేసర్ జాన్ హేస్టింగ్స్ వేసిన 18 బంతుల ఓవర్ గురించే పెద్ద చర్చ నడుస్తోంది. ఎందుకంటే, ఆ ఓవర్ పూర్తి కాకముందే మ్యాచ్ ముగిసిపోయింది.ఆస్ట్రేలియా ఛాంపియన్స్ తరఫున 8వ ఓవర్ వేయడానికి వచ్చిన జాన్ హేస్టింగ్స్, తన బౌలింగ్‌తో క్రికెట్ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఈ ఓవర్‌లో అతను ఏకంగా 12 వైడ్‌లు, ఒక నో బాల్ వేశాడు. అంటే, 13 ఎక్స్ ట్రా బాల్స్. మొత్తంగా అతను 18 బంతులు వేశాడు.. కానీ అందులో కేవలం 5 బంతులు మాత్రమే వేశాడు. ఆ ఓవర్ పూర్తి కాకముందే పాకిస్తాన్ ఛాంపియన్స్ జట్టు సులువుగా లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది. హేస్టింగ్స్ ఈ ఓవర్‌లో 20 పరుగులు సమర్పించుకోవడమే కాకుండా, మ్యాచ్ కూడా ముగిసిపోయింది.



ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్తాన్ ఛాంపియన్స్ కెప్టెన్ షోయబ్ మాలిక్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అతని నిర్ణయం సరైనదే అని నిరూపితమైంది. ఆస్ట్రేలియా ఛాంపియన్స్ జట్టు కేవలం 74 పరుగులకే కుప్పకూలింది. మొత్తం జట్టు 11.5 ఓవర్లలోనే పెవిలియన్ చేరింది. పాకిస్తాన్ మాజీ స్పిన్ దిగ్గజం సయీద్ అజ్మల్ తన అద్భుతమైన బౌలింగ్‌తో 6 వికెట్లు పడగొట్టగా, ఇమాద్ వసీం 2 వికెట్లు తీసుకున్నాడు. కంగారూ ఛాంపియన్స్ జట్టు తరఫున బెన్ డంక్ అత్యధికంగా 26 పరుగులు చేశాడు.75 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన పాకిస్తాన్ ఛాంపియన్స్ ఓపెనర్లు ఎలాంటి తప్పు చేయలేదు. జట్టు 7.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని సాధించి ఘన విజయం సాధించింది. షర్జీల్ ఖాన్ 23 బంతుల్లో 32 పరుగులు, షోయబ్ మక్సూద్ 26 బంతుల్లో 28 పరుగులు చేసి జట్టుకు ఏకపక్ష విజయాన్ని అందించారు. అద్భుత ప్రదర్శన చేసిన సయీద్ అజ్మల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ మ్యాచ్ పాకిస్తాన్ అద్భుతమైన విజయానికి గుర్తుండిపోవడమే కాకుండా, జాన్ హేస్టింగ్స్ వేసిన 18 బంతుల ఓవర్ క్రికెట్ చరిత్రలోని అత్యంత వింత క్షణాలలో ఒకటిగా నిలిచిపోయింది.

# ఆసియా కప్‌పై అభిమానుల ఆగ్రహం

ఆసియా కప్ 2025లో సెప్టెంబర్ 14న భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌పై పార్లమెంట్ నుంచి గల్లీ వరకు చర్చ జరుగుతోంది. అదే సమయంలో, సోషల్ మీడియా ద్వారా కూడా పాకిస్తాన్‌తో మ్యాచ్‌పై ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆసియా కప్‌లో జరిగే ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలని ప్రజలు అంటున్నారు. భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌పై సోషల్ మీడియాలో పలు రకాల స్పందనలు వస్తున్నాయి, భారత్, పాకిస్తాన్ మధ్య ఆసియా కప్‌లో జరిగే మ్యాచ్‌పై ప్రజల్లో చాలా కోపం ఉంది. అంశ్ అనే యూజర్ బీసీసీఐపై విమర్శలు చేస్తూ తన ఎక్స్ ఖాతాలో, పొరుగు దేశం కారణంగా తమ వారిని కోల్పోయిన వారు భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌ను ఎలా చూడగలరని రాశారు. మనం ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలి. ప్రసారం చేసేవారికి ఒక్క రూపాయి కూడా వెళ్ళకూడదు.ఒక యూజర్ తన ఎక్స్ ఖాతాలో, మనం అందరం భారత్-పాకిస్తాన్ మ్యాచ్ చూడకూడదని నేను అనుకుంటున్నాను అని రాశారు. ఈ యూజర్, మనం మ్యాచ్ చూడకపోతే వాళ్లకు డబ్బులు ఎలా వస్తాయి ఎలా సంపాదిస్తారో చూద్దామని కూడా రాశారు. గబ్బర్ అనే వ్యక్తి ప్రభుత్వం, ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తూ, భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌పై పార్లమెంటులో ఎవరూ మాట్లాడకపోవడం చాలా ఆశ్చర్యంగా ఉందన్నారు. అసదుద్దీన్ ఒవైసీ (లోక్‌సభ సభ్యుడు) మాత్రమే మాట్లాడారు. ప్రతిపక్షాల నుంచి ఏమీ రాలేదు. టోస్ట్ రెండు వైపులా వెన్న రాసినట్లు ఉంది అని విమర్శించారు. ఎక్స్‌లో, మరొక యూజర్ భారత జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను ట్యాగ్ చేస్తూ, మీరు నిజమైన దేశభక్తుడని మేము ఇప్పటివరకు అనుకుంటున్నాము, కాని భారత్ %జం% పాకిస్తాన్ ఆసియా కప్ మ్యాచ్‌పై మీ మౌనం మమ్మల్ని నిరాశపరిచింది. మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? అని ప్రశ్నించారు. ఈ వ్యక్తి పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యుల బాధను వీడియో ద్వారా చూపించారు.

# ఆర్‌సీబీ నుంచి విరాట్ కోహ్లీని తప్పించేందుకు భారీ స్కెచ్

## మాజీ ఇంగ్లాండ్ స్టార్ మొయిన్ అలీ సంచలన వ్యాఖ్యలు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీకి ఐపీఎల్ ట్రోఫీని గెలిపించడంలో విరాట్ కోహ్లీ సుదీర్ఘ కాలం పాటు కెప్టెన్‌గా ఉన్నప్పటికీ, అనేక సవాళ్లను ఎదుర్కొన్నాడు. అయితే, 2019లో కోహ్లీ కెప్టెన్సీని తొలగించి, మరో ఆటగాడికి పగ్గాలు అప్పగించే ఆలోచన యాజమాన్యం చేసిందన్న సంచలన విషయాన్ని మాజీ ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ మొయిన్ అలీ ఇటీవల వెల్లడించారు. ఈ వార్త క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది. ఐపీఎల్ చరిత్రలో బెంగళూరు కి 2019 సీజన్ ఒక పీడకలగా మిగిలిపోయింది. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో, జట్టు 14 మ్యాచ్‌లలో కేవలం 5 విజయాలు మాత్రమే సాధించి, పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. ఈ ఘోర ప్రదర్శన అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేయడమే కాకుండా, ఫ్రాంచైజీ లోపల పెద్ద మార్పులకు, ముఖ్యంగా నాయకత్వ మార్పుకు దారితీసేలా అంతర్గత చర్చలను రేకెత్తించింది.అప్పట్లో జట్టులో భాగమైన మొయిన్ అలీ వెల్లడించిన ప్రకారం, కోహ్లీ స్థానంలో పార్థివ్ పటేల్‌ను కెప్టెన్‌గా నియమించే విషయాన్ని ఫ్రాంచైజీ సీరియస్‌గా పరిశీలించింది. "అవును, అతడు (పార్థివ్) దాదాపు కెప్టెన్ అయ్యేవాడని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను" అని మొయిన్ అలీ ఓ మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. "గ్యారీ కిర్‌స్టన్ అక్కడ కోచ్‌గా ఉన్న చివరి సంవత్సరంలో, పార్థివ్ కెప్టెన్ కావడానికి సిద్ధంగా ఉన్నాడు. అతడికి అద్భుతమైన క్రికెట్ మెదడు ఉంది. అప్పట్లో అదే చర్చ జరిగింది" అని అలీ వెల్లడించారు. అయితే, ఏ కారణాల వల్ల ఈ మార్పు జరగలేదో మాత్రం స్పష్టంగా చెప్పలేదు. విరాట్ కోహ్లీ 2013లో డేనియల్ వెటోరి నుంచి పూర్తిస్థాయి కెప్టెన్సీ పగ్గాలు అందుకున్నాడు. 2021 వరకు అతను నడిపించాడు. ఆ తర్వాత తన పనిభారాన్ని తగ్గించుకోవడానికి కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. అతని కెప్టెన్సీలో 2016లో ఫైనల్‌కు చేరినప్పటికీ, ఐపీఎల్ ట్రోఫీని గెలవలేకపోయింది. 2017లో ఎనిమిదో స్థానంలో, 2019లో మళ్ళీ అట్టడుగు స్థానంలో నిలవడంతో, కోహ్లీ నాయకత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి.

# అంజీర్ పండ్లను తింటే అద్భుతమైన ప్రయోజనాలు..!!



అంజీర్. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తోంది. అంజీర్ పండ్లతోపాటు ఇవి డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ అందుబాటులో ఉంటాయి. అంజీర్ పండ్లు మనకు కేవలం సీజన్‌లోనే లభిస్తాయి. కానీ డ్రై ఫ్రూట్స్ మాత్రం ఎప్పుడూ లభ్యం అవుతాయి. అంజీర్ పండ్లను తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. రాత్రి పూట 3 అంజీర్ పండ్లను నీటిలో నానబెట్టి వాటిని మరుసటి రోజు ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా తింటే ఎంతో మేలు జరుగుతుంది. అంజీర్ తో జీర్ణ వ్యవస్థ తో పాటుగా శరీరంలో అనేక భాగాలకు ప్రయోజనం కలుగుతుంది. డ్రై ఫ్రూట్స్ లో అంజీర్ కు ప్రత్యేక స్థానం ఉంది. వీటిల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే మలబద్దకం సమస్య ఉండదు. వీటి ద్వారా జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంజీర్ పండ్లలో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లతోపాటు పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను ఉదయం తింటే శరీరానికి రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది. అంజీర్ పండ్లలో క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచి ఎముకలు పటిష్టంగా మారేలా చేస్తాయి. అంజీర్ పండ్లను నానబెట్టడం వల్ల ఈ పోషకాల శాతం మరింత పెరుగుతుంది. అంజీర్ తీసుకోవటం వలన ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. ముఖ్యంగా మెనోపాజ్ దాటిన మహిళలకు ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. వెన్నెముక సమస్యలు రాకుండా ఉంటాయి. వీటిని తింటే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. బీపీ తగ్గుతుంది. హైబీపీ నియంత్రణలో ఉంటుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అధికంగా బరువు ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే బరువు తగ్గడం చాలా తేలికవుతుంది. షుగర్ ఉన్నవారు సైతం ఈ పండ్లను నిర్భయంగా తినవచ్చు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. ఆ కోటా టికెట్లు పెంపు, దర్శనంలో కీలక మార్పు..!! అంజీర్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్ ఉంటాయి. దీంతో శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులు తగ్గిపోతాయి. ఫలితంగా క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. రోజూ రాత్రి 3 అంజీర్ పండ్లను నీటిలో నానబెట్టి వాటిని మరుసటి రోజు ఉదయం తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

# స్వీట్స్ ఎక్కువ తింటున్నారా? అయితే ఈ రోగాలకు వెల్కమ్ చెప్పినట్టే!




చాలామంది విపరీతంగా స్వీట్లు తింటూ ఉంటారు. అయితే స్వీట్లు తినడం మంచిదేనా? వీటిని తింటే ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది? అసలు స్వీట్ల విషయంలో మనం తెలుసుకోవాల్సిన ముఖ్యమైన అంశాలు ఏమిటి? అనేది ప్రస్తుతం మనం చూద్దాం. చక్కెర ఉండడం వల్ల స్వీట్స్ ఆరోగ్యానికి హాని మనం తినే స్వీట్లలో ఎక్కువ చక్కెర మోతాదు ఉంటుంది. ఇది మనకు అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతుంది. సహజంగా శుభకార్యాలలో, పండుగలు, పబ్బాలు సమయంలో ఎక్కువగా స్వీట్లు తింటూ ఉంటారు. సహజంగా స్వీట్లలో చక్కెరే ఉండడం వల్ల ఇవి ఆరోగ్యానికి హాని చేస్తాయని వైద్యులు చెబుతున్నారు. స్వీట్లు తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, పరిమితిని మించి స్వీట్లు తినడం ఏమాత్రం మంచిది కాదని సూచిస్తున్నారు. ఈ స్వీట్స్ లో చక్కెర ఎక్కువ అధిక చక్కెర ఉన్న స్వీట్లు తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని, ఊబకాయం, షుగరు, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా లడ్డూ, జిలేబి, గులాబ్ జామున్ వంటి స్వీట్లలో చక్కెర శాతం ఎక్కువ. వీటిని ఎక్కువగా తింటే ఆరోగ్యానికి మరింత ప్రమాదం వస్తుందని అంటున్నారు. ఖనీలివతీవట ఃఎ చక్కెర ఎక్కువ ఉన్న స్వీట్లను మితంగా తినాలని నిపుణుల హెచ్చరిక స్వీట్లు తినాలనుకుంటే ఇటువంటి చక్కెర ఎక్కువ ఉన్న స్వీట్లను మితంగా తినాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్వీట్లలో చక్కెర మోతాదు గురించి అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యం. చక్కెర వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం ఆరోగ్యకరమైన ఆహారాలను ఎంచుకోవడానికి సహాయపడుతుంది. దీని ద్వారా ప్రజలు ఆహారం విషయంలో సరైన నిర్ణయాలు తీసుకోగలుగుతారు. జాగ్రత్త స్వీట్స్ తినే విషయంలో జాగ్రత్త సాంప్రదాయ స్వీట్లకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉన్నాయి. పంచదారకు బదులుగా తేనె వంటి సహజమైన తీపి పదార్థాలను వాడవచ్చు . స్వీట్లు చేసేటప్పుడు చక్కెర మోతాదును తగ్గించవచ్చు. ఈ మార్పులు చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే ఇష్టమైన స్వీట్లను ఆస్వాదించవచ్చు. స్వీట్స్ తినే విషయంలో అవగాహన పెంచుకోవడం, పరిమితి పాటించడం ద్వారా మన ఆరోగ్యాన్ని కొంతవరకు కాపాడుకోవచ్చు. సరైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా, భారతీయ స్వీట్లను ఆనందిస్తూనే ఆరోగ్యంగా ఉండవచ్చు.

# గర్భిణీ స్త్రీలు బొబ్బట్లు తింటున్నారా..?



గర్భధారణ సమయంలో ఆహారం విషయంలో చాలామంది మహిళలకు అనేక సందేహాలు ఉంటాయి. సాంప్రదాయ వంటకమైన బొబ్బట్లు తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం. బొబ్బట్లు తినవచ్చా? గర్భధారణ సమయంలో బొబ్బట్లు తినవచ్చు, అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. బొబ్బట్లు మైదా పిండి, శనగపప్పు, బెల్లం/చక్కెర, నెయ్యితో తయారు చేస్తారు. ఇవి సాధారణంగా సురక్షితమైనవే. కానీ, మితంగా తీసుకోవడం ముఖ్యం. "ప్రభుత్వ హాస్టల్‌లో గర్భవతులైన ఇద్దరు బాలికలు .కారణం ఎవరో తెలుసా..?" ఆరోగ్య ప్రయోజనాలు: శక్తిని అందిస్తాయి: బొబ్బట్లలో ఉండే పిండి పదార్థాలు (కార్బోహైడ్రేట్లు) మరియు బెల్లం తక్షణ శక్తిని అందిస్తాయి. గర్భధారణ సమయంలో అలసట సాధారణం కాబట్టి, ఇది కొంత ఉపశమనం కలిగిస్తుంది. ఐరన్ లభిస్తుంది: బెల్లంలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. గర్భిణులకు రక్తహీనత రాకుండా ఉండటానికి ఐరన్ చాలా అవసరం. బొబ్బట్లు తినడం వల్ల శరీరానికి అవసరమైన కొంత ఐరన్ లభిస్తుంది. జీర్ణక్రియకు సహాయం: శనగపప్పులో ఫైబర్ ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. గర్భధారణ సమయంలో మలబద్ధకం ఒక సాధారణ సమస్య. అయితే, శనగపప్పులో ఉండే ఫైబర్ కొంతవరకు ఉపశమనం కలిగించవచ్చు.' నెయ్యి ప్రయోజనాలు: బొబ్బట్లు తయారుచేయడానికి ఉపయోగించే నెయ్యి ఆరోగ్యకరమైన కొవ్వులను అందిస్తుంది. ఇది కొవ్వులో కరిగే విటమిన్లను (ం, ఆ, ఇ, ఐ) శరీరం గ్రహించడానికి సహాయపడుతుంది. ప్రోటీన్: శనగపప్పులో ప్రోటీన్ ఉంటుంది, ఇది కండరాల పెరుగుదలకు మరియు కణాల మరమ్మత్తుకు అవసరం. గమనించాల్సిన అంశాలు: మితంగా తీసుకోవాలి: బొబ్బట్లలో కేలరీలు మరియు చక్కెర ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, మధుమేహం లేదా గర్భధారణ మధుమేహం ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. బొబ్బట్లు శుభ్రమైన వాతావరణంలో, తాజాగా తయారు చేసినవి తినడం మంచిది. మైదాకు బదులు: వీలైతే, మైదాకు బదులుగా గోధుమ పిండి లేదా ఇతర పోషకమైన పిండిని ఉపయోగించడం ద్వారా బొబ్బట్లను మరింత ఆరోగ్యకరంగా మార్చు కోవచ్చు. మొత్తం మీద, గర్భధారణ సమయంలో బొబ్బట్లను అప్పు డప్పుడు, మితంగా తీసుకోవ డం వల్ల ఎటు వంటి సమస్య ఉండదు. అయితే, ఏదైనా కొత్త ఆహారం విషయంలో సందేహ లుంటే, మీ వైద్యుడిని లేదా పోష కాహార నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

# హార్ట్ ఎటాక్ ముప్పు తప్పాలంటే.. ఈ మార్పులు అవసరం..!!




హార్ట్ ఎటాక్. ఈ మధ్య కాలంలో ఆందోళన కలిగిస్తోంది. వయసుతో సంబంధం లేకుండా ప్రాణాల ను బలి తీసుకుంటోంది. గుండెపోటు రావటానికి అనేక కారణాలు ఉంటాయి. ప్రధానంగా శరీరం లోని కొలెస్ట్రాల్ స్థాయి గుండె పైన ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. అధిక మొత్తంలో కొలెస్ట్రాల్ నిల్వలు పేరుకోవటమే ఎక్కువ మందిలో గుర్తించిన కారణం. రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా, హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. ఇందుకు గాను నిత్యం మనం తీసుకునే ఆహారం.. జీవన శైలిలో పలు మార్పులు చేసుకోవాలి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు, ట్రై గ్లిజరైడ్స్ స్థాయిలు అధికంగా ఉంటే గుండెకు నష్టం తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే హెచ్‌డీఎల్ అంటే మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుకోవాలి. ఇందు కోసం ఓట్స్ మేలు చేస్తాయి. ఓట్స్‌లో సాల్యుబుల్ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌కు అతుక్కుంటుంది. అది బయటకు వెళ్లేలా చేస్తుంది. కనుక ఓట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే గుండె పోటు రాకుండా నివారించవచ్చని సూచిస్తున్నారు. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో పప్పు దినుసులు, శనగలు, పచ్చి బఠానీలు కూడా ఎంతగానో మేలు చేస్తాయి. వీటిల్లోనూ సాల్యుబుల్ ఫైబర్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె పోటు రాకుండా చేస్తుందిని సూచిస్తున్నారు. బాదంపప్పు, వాల్ నట్స్, చియా విత్తనాలు, అవిసె గింజలు వంటి ఆహారాలను తీసుకోవాలి. వీటిల్లో ఉండే మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఫైబర్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అయితే వీటిని రోజూ నీటిలో నానబెట్టి తినాల్సి ఉంటుంది. సాల్మన్, మాకరెల్, హెర్రింగ్, ట్యూనా వంటి చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. వీటిని తరచూ తింటే ట్రై గ్లిజరైడ్స్‌ను తగ్గిస్తాయి. బీపీ నియంత్రణలో ఉండేలా చేస్తాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చెబుతున్న ప్రకారం వారంలో కనీసం 2 సార్లు చేపలను తింటే గుండె పోటు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. ఐటీ ఉద్యోగాల ఊచకోత, ఒకేసారి 12 వేల మందిపై వేటు- లిస్టులో నెక్ట్స్..!! పాలకూర జ్యూస్‌ను రోజూ తాగితే ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ కె, నైట్రేట్స్ రక్త నాళాలను వెడల్పుగా చేస్తాయి. బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీల వంటి బెర్రీ పండ్లను రోజూ తింటుండాలి. వీటితో పాటుగా రోజు నడక, శారీరక వ్యాయామం, మంచి నిద్ర, ఒత్తిడి తగ్గించుకోవటం ద్వారా గుండె పోట్లకు దూరంగా ఉండవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

# కంటి చూపు తగ్గేదేలే .. ఇదిగో పాశుపతాస్త్రం!

సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటారు. అటువంటి కళ్ళు ఆరోగ్యంగా ఉంటేనే మనం ఏ పనైనా చేయగలుగుతాం. కళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కాపాడుకోవడానికి ముఖ్యంగా ఆహారం పైన శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉంది. మనం తినే ఆహారం మన కంటి ఆరోగ్యానికి ఏ విధంగా దోహదం చేస్తుంది? కళ్ళు ఆరోగ్యంగా ఉండాలంటే ఏమి తినాలి అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. కళ్ళ ఆరోగ్యం కోసం ఇవి తినండి కంటి ఆరోగ్యానికి ముఖ్యంగా ఆకుకూరలు తినాలి. ఆకుకూరల్లో విటమిన్ ఏ ఉంటుంది. పాలకూర, బచ్చలి కూర, తోటకూర వంటి ఆకుకూరలలో లుటిన్, జియాక్సంతిన్ పుష్కలంగా ఉంటాయి. అంతేకాదు విటమిన్ సి ఎక్కువగా ఉండే పండ్లను తినడం కూడా కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నారింజ, బత్తాయి, నిమ్మ వంటి పండ్లు విటమిన్ సి తో కూడుకొని ఉంటాయి. ఈ పండ్లను తినడం కంటిలోని నా రక్తనాళాల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇవి బాగా తింటే మీ కళ్ళు హెల్దీగా ఉంటాయి కళ్ళు బాగా కనిపించాలంటే కంటి ఆరోగ్యం బాగుండాలంటే చేపలను ఆహారంలో భాగంగా చేసుకోవాలి. చేపలలో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. అలాగే గుడ్లు కూడా కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. గుడ్లలో ఉండే విటమిన్ ఎ కంటి ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది .ఇక మనం తీసుకునే ఆహారంలో నట్స్, సీడ్స్ కూడా మన కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. పప్పు ధాన్యాలతోనూ కంటి ఆరోగ్యం మినుములు, శనగలు మరియు బీన్స్ జింక్‌ను అందిస్తాయి. ఇది కంటి ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైనది. జింక్ విటమిన్ ఎని కాలేయం నుండి రెటినాకు రవాణా చేయడంలో సహాయపడుతుంది. పప్పు ధాన్యాలను తినడం రాత్రి దృష్టిని మెరుగుపరచడంలో, వయస్సుతో సంబంధిత మాక్యులార్ డిజెనరేషన్‌ను నివారించడంలో



సహాయపడుతుంది. అయితే ఈ రోగాలకు వెల్కమ్ చెప్పినట్టే ఆహారమే కాదు నీరు కూడా కంటి ఆరోగ్యానికి అవసరం బాదంపప్పు, వాల్నట్స్, జీడిపప్పు వంటివి విటమిన్ ఈ తో పాటు ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్, జింక్‌లను అందిస్తాయి. ఇవి మన కంటి ఆరోగ్యం మెరుగుపడటానికి దోహదం చేస్తాయి. మనం తీసుకునే ఆహారంలో క్యారెట్ కూడా విటమిన్ ఏ తో నిండి ఉండటం వలన మన కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. అంతేకాదు సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవడం, తగినంత నీరు తీసుకోవడం మన కంటి ఆరోగ్యానికి కీలకమైనవి.




# హరిహరవీరమల్లులో కొన్ని సీన్ల తొలగింపు




దాదాపు అయిదేళ్ల చిత్రీకరణ తర్వాత.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన.. 'హరిహర వీరమల్లు' భారీ అంచనాల మధ్య ఈనెల 24న థియేటర్లలో విడుదలైంది. ఈ పాన్ఇండియా మూవీ ఇప్పటివరకు దేశవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద సుమారు రూ.75 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాలో కొన్ని సన్నివేశాల్లో వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌లు సరిగా లేవని సోషల్ మీడియా వేదికగా చర్చ జరుగుతోంది. వీటిని పరిగణనలోకి తీసుకున్న ఆ చిత్ర బృందం అలాంటి కొన్ని సీన్లను సినిమాలోంచి తొలగించింది. హీరో, అతడి అనుచరులు కొండ అంచున గుర్రాలపై స్వారీ చేసే సీన్‌ను కుదించారు. అలాగే జెండా సన్నివేశాన్ని పూర్తిగా తొలగించారు. పవన్ బాణాలు సంధించే యాక్షన్ సీన్‌లో చిన్నచిన్న మార్పులు చేశారు. క్లైమాక్స్ నిడివి కూడా బాగా తగ్గింది. ఇలా మొత్తంగా 10 నుంచి 15 నిముషాల ఫుటేజీని సినిమా నుంచి తొలగించారు. ప్రస్తుతం థియేటర్లలో ఈ సవరించిన వెర్షనే ప్రదర్శితమవుతోంది. అయితే ఈ సన్నివేశాల తొలగింపు గురించి చిత్రబృందం ఎలాంటి ప్రకటనా చేయలేదు.



# అప్పుడే ఓటిటిలోకి వీరమల్లు

## 21 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో ప్రసారం

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ఫర్వాలేదని అనిపించుకుంటోంది. మూడేండ్ల తర్వాత పవన్ నటించిన చిత్రం అవడం, హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ కావడం ఈ సినిమాకు మంచి హైప్ తీసుకు వచ్చాయి. అదీగాక ఎన్నడు లేనిది పవన్ కల్యాణ్ స్వయంగా మీడియా ముందుకు వచ్చి ఓ రేంజ్‌లో ప్రమోషన్స్ చేయడం ఈ సినిమాకు బాగా కలిసి వచ్చి అదిరిపోయే ఓపెనింగ్స్ రాబట్టింది. అయితే.. ఇప్పుడు ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధం అవుతోంది.ఇప్పుడీ చిత్రం ఆగష్టు 21 గురువారం నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో లో స్ట్రీమింగ్‌కు రానుంది. 17వ శతాబ్దంలో నడిచే కథగా రూపొందిన ఈ చిత్రంలో కృష్ణా తీరంలో లభించిన కోహినూర్ వజ్రం అనేక రాజుల చేతులు మారి మొగలుల చెంతకు చేరుతుంది. అదే సమయంలో దొంగతనాలు చేస్తూ నాటి బ్రిటీష్ వాళ్లకు, పాలెగాళ్లకు సింహస్వప్నంలా మారతాడు వీరమల్లు. ఓ చోరీ విషయంలో నాటి కుతుబ్ షాహీ సైనికులకు చిక్కుతాడు. అయితే.. దక్కన్ ఆత్మ గౌరవానికి చిహ్నమైన కోహినూర్ వజ్రాన్ని మొగలుల వద్ద నుంచి తీసుకు వస్తే అడిగింది ఇస్తా, చేస్తా అని ఆ రాజు మాట ఇవ్వడంతో ఢిల్లీ ప్రయాణం స్టార్ట్ చేస్తాడు. ఈక్రమంలో వీరమల్లుకు ఎదురైన ఘటనలు, అదే సమయంలో హిందువులపై జరుగుతున్న దాడుల విషయంలో ఏం చేశాడు, అసలు వీరమల్లు ఎవరు, అతని వెనక దాగి ఉన్న రహస్యం ఏంటి, చివరకు ఔరంగజేబుకు ఎదురు పడ్డాడా లేదా అనే పాయింట్ సినిమా సాగుతుంది. ముఖ్యంగా కీరవాణి సంగీతం ఈ సినిమాకు సెకండ్ హీరో అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సినిమా చూస్తున్నంత సేపు ఎక్కడా బోర్ కొట్టనప్పటికీ అసలు మ్యాటర్‌కు వెళ్ళక పోవడమే కాస్త నిరూత్సాహ పరుస్తుంది.



# విఎఫెక్స్ పనుల్లో విశ్వంభర

## సెప్టెంబర్‌కు విడుదల అనుమానమే?




మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్ సోషియో ఫాంటాషి సినిమా 'విశ్వంభర'. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. వంశి ప్రమోద్ భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. అనుకోని కారణాల వలన షూటింగ్ డిలే అవుతూ వస్తున్న ఈ సినిమా స్పెషల్ సాంగ్ షూటింగ్ ను ఇటీవల ఫినిష్ చేసారు. మౌని రేయ్ చిరు సరసన స్టెప్పులేస్తోంది. దాంతో షూటింగ్ మొత్తం పూర్తిఅయింది. ఎప్పుడో విడుదల కావాల్సిన విశ్వంభర విఎఫెక్స్ వర్క్ కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. విశ్వంభర రిలీజ్ కు వచ్చిన నెగిటివ్ కామెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని రీ వర్క్ చేస్తున్నారు. దాదాపు రూ. 75 కోట్లు- విఎఫెక్స్ కోసం ఖర్చు పెడుతోంది. ఇదిలా ఉండగా విఎఫెక్స్ వర్క్ ఆగస్టు చివరి నాటికి ఫినిష్ అవుతుందని సెప్టెంబర్ 25 న విశ్వంభర రిలీజ్ అని టాలీవుడ్ లో వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ ఇప్పటికే అదే డేట్ కు బాలయ్య - బోయపాటిల అఖండ 2, పవర్ స్టార్ క్షప రెడీ గా ఉన్నాయి. దాంతో ఆ రెండు సినిమాలతో పోటీ- ఎందుకు అందుకున్నారో ఏమో విశ్వంభరను మరోసారి వాయిదా వేసేందుకు రెడీ అయ్యారు. విశ్వంభర సెప్టెంబర్ రేస్ నుండి తప్పుకుని డిసెంబరుకు వెళ్తోంది. రాజాసాబ్ సంక్రాంతికి వెళ్లే అవకాశం ఉంది.




# మాస్ ఎమోషనల్ డ్రామాగా పెద్ది

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్నతాజా చిత్రం 'పెద్ది' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆర్ఆర్ఆర్ తర్వాత 'గేమ్ ఛేంజర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చరణ్ ఈ చిత్రంతో నిరాశపరిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఫెయిల్యూర్‌ను మరి చిపోయేలా, ఓ మాస్ ఎమోషనల్ డ్రామాతో వస్తున్నాడు చరణ్. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కోసం మరో డెప్త్ ఉన్న క్యారెక్టర్ డిజైన్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు పెద్ది సినిమాను స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిస్తున్నారు. క్రికెట్, కబడ్డీ, కుస్తీ వంటి స్థానిక ఆటల నేపథ్యంలో సినిమా సాగనుందని సమాచారం. చరణ్ ఇందులో 'ఆట కూలీ' పాత్రలో కనిపించనున్నట్టు టాక్. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చరణ్ గెటప్ కూడా మరీ డిఫరెంట్‌గా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు మ్యూజిక్ మాస్ట్రో ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల రామ్ చరణ్ న్యూ బల్కీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ను ఆగస్టు 25, 2025, వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. గ్లింప్స్ మూవీపై అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లగా, ఇప్పుడు ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న సాంగ్స్ అభిమానులకి పూనకాలు తెప్పిం చడం గ్యారెంటీ- అంటున్నారు. పెద్ది' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్,




సుకుమార్ రైటింగ్స్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సినిమా స్కేల్, టెక్నికల్ టీమ్, నటీనటుల ఎంపిక అన్నీ చూస్తే ఇది రామ్ చరణ్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవబోతుందని అభిమానులు నమ్ముతున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శ ర వే గ ం గా సాగుతోంది. ఇటీవల రామ్ చరణ్ జిమ్ లుక్ ఒకటి వైరల్ కాగా, అది చూసిన ఫ్యాన్స్ పిచ్చెక్కిపోయారు.



# అమెజాన్‌లో 8నుంచి అరేబియా కడలి స్ట్రీమింగ్

సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సిరీస్ 'అరేబియా కడలి' ఓటిటి వేదికగా విడుదలవుతోంది. సూర్యకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీకి స్టార్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దీనికి రైటర్‌గా పని చేయడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరించారు. దీంతో ఈ సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. అమెజాన్‌లో ఆగస్టు 8 నుంచి అందుబాటులోకి రానున్నట్లు- తెలిపింది. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానున్నట్లు- అమెజాన్ ప్రైమ్ తెలిపింది. 'కాలానికి అందరూ సమానమే. అందరూ ఒడుదొడుకులను ఎదుర్కోవాల్సిందే' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. రెండు గ్రామాలకు చెందిన కొందరు మత్స్యకారులు అనుకోకుండా బార్డర్ క్రాస్ చేస్తారు. దీంతో వాళ్లను విదేశీ జైల్లో బంధిస్తారు. అక్కడినుంచి వాళ్లు ఎలా బయటకు వచ్చారనే కథాంశంతో ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఇది రూపొందింది.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**